

APTEL/26/A4813

# శ్రీ వార్త

జాతీయ తెలుగు దినపత్రిక

కొత్త ఆలోచన.. కొత్త వార్త




సంపుటి : 01 సంచిక :69 ఎడిటర్.: కూరేటి సతీష్ పేజిలు : 08, వెల రూ. 2రూ/ బుధవారం - 16 - సెప్టెంబర్ - 2026

Published From : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



2లో

### షేక్ హసీనా తిరుగు ప్రయాణం ముంగిట షాక్

## ఏడుగురు అవామీ లీగ్ నేతలకు ఉరిశిక్ష

డిసెంబర్ నాటికి బంగ్లాదేశ్ వస్తానని ప్రకటించిన షేక్ హసీనా

ఇప్పటికే హసీనాకు ఉరిశిక్ష విధించిన ట్రిబ్యునల్

అవామీ లీగ్ నేతలకు ఉరిశిక్ష విధించిన అదే ట్రిబ్యునల్

## యూపీఐపై ఛార్జీలు విధిస్తే భారత్‌లో మళ్లీ క్యాష్ వినియోగం పెరుగుతుంది అష్నీర్ గ్రోవర్



2లో

యూపీఐపై ఛార్జీలను వ్యతిరేకించిన అష్నీర్ గ్రోవర్

ఛార్జీలు విధిస్తే ప్రజలు నగదు వైపు మళ్లే అవకాశం ఉందని వ్యాఖ్య

రూ.2,000 దాటిన లావాదేవీలపై స్పష్టత లేదని వెల్లడి

యూపీఐ లావాదేవీల విలువలో 66 శాతం పెద్ద ట్రాన్సాక్షన్సే ఉన్నాయని వెల్లడి

ఎండీఆర్ భారాన్ని వ్యాపారులు వినియోగదారులపై మోపొచ్చని అంచనా

## నేడు నెల్లూరు జిల్లాకు మంత్రి లోకేశ్.. పలు కార్యక్రమాలకు శ్రీకారం



2లో

- నెల్లూరు నగరంలో ఆధునికీకరించిన రెండు ప్రభుత్వ పాఠశాలల ప్రారంభోత్సవం
- కోవూరులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న లోకేశ్
- కోవూరు నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం




2లో

## ఏపీలో నిరుద్యోగులకు గుడ్‌న్యూస్.. 892 పోస్టులకు ఏపీపీఎస్సీ నోటిఫికేషన్లు

- 163 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్
- గ్రూప్-1 పోస్టులకు అక్టోబర్ 6 నుంచి 27 వరకు దరఖాస్తులు
- 729 పోస్టుల భర్తీకి అర్హత, నియామక పరీక్షల వివరాలు, ఇతర అంశాలను ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది
- అక్టోబర్ 16 నుంచి నవంబర్ 5 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు

## ఏపీలో పురపాలక ఎన్నికల

# దిశగా ఈసీ అడుగులు

ఫారం-1 నోటీసుతో పాటు వార్డుల వారీ ఫొటో ఓటర్ల జాబితాలను ఈనెల 22న ప్రకటించాలి

★ 12 నగరపాలక సంస్థలు, 29 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితాల తయారీ

★ రాష్ట్రంలోని 106 పురపాలక, నగర పంచాయతీల్లో డీలిమిటేషన్ పూర్తయిన 58 చోట్ల కూడా సెప్టెంబరు 3నే జాబితాలను వెల్లడించారు



అమరావతి: ఏపీలో పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ప్రక్రియ వేగవంతమైంది. ఇందులో భాగంగా మరో 12 నగరపాలక సంస్థలు, 29 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితాల తయారీ, ప్రచురణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. మిగతా 2 లో



2లో

### మాజీ ఉప ముఖ్యమంత్రి

## ఆళ్ల నాని హఠాన్మరణం

- గుండెపోటుతో ఆళ్ల నాని మృతి
- 1969లో ఏలూరులో జన్మించిన ఆళ్ల నాని
- గత ఏడాది వైసీపీని వీడి టీడీపీలో చేరిన నాని

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఏపీ మాజీ డిప్యూటీ సీఎం

### ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై చంద్రబాబు సీరియస్..

# కఠిన చర్యలకు ఆదేశం

జీవో నెం.9 నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని వెల్లడి

- ప్రభుత్వంపై బురద జల్లేందుకు అభ్యర్థులను రెచ్చగొడుతున్నాయని కోచింగ్ సెంటర్లపై ఆరోపణ
- రాజకీయ ప్రయోజనాల కోసమేనని ప్రభుత్వ నిర్ధారణ
- రాజకీయ కుట్రల్లో భాగస్వాములను చేస్తే సహించేది లేదని స్పష్టీకరణ



అమరావతి: పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్న ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు మిగతా 2 లో

### నా పీఆర్ఓ, పీఏపై 15 మంది

## గూండాలు దాడి చేశారు: కేటీఆర్

సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ముసుగులు ధరించిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారన్న కేటీఆర్

- పీఎస్ బయట, లోపల ఉన్న సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని డిమాండ్
- రేవంత్ పాలనతో తెలంగాణ రౌడీ రాజ్యంలా మారిందని మండిపాటు



హైదరాబాద్: హైదరాబాద్ లోని సైఫాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తన పీఆర్ఓ మహేశ్ మాణిక్య, పీఏ మహేందర్ రెడ్డిపై దాడి చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మిగతా 2 లో

# ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా మరింత సహకారం అందించాలి

## 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు

- 30 వేల ఎకరాల్లో అత్యాధునిక సదుపాయాలతో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం
- తెలంగాణలోని విద్యా, పర్యాటక, వైద్య రంగాల్లో కలిసి పని చేద్దాం
- 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం
- డిసెంబర్ 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు భారత్ ఫ్యూచర్ సిటీ



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా మరింత సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని విద్యా, పర్యాటక, వైద్య రంగాల్లో కలిసి పని చేద్దామని కోరారు. భారత పర్యటనలో ఉన్న ఆగా ఖాన్ ఫౌండేషన్ చైర్మన్ హిజ్ హైనెస్ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎ గారు హైదరాబాద్ వచ్చిన సందర్భంగా మిగతా 2 లో



2లో

## లోతుకుంట భూ వివాదంపై సుప్రీం తీర్పు.. స్పందించిన హైడ్రా కమిషనర్

- కాలపరిమితి ముగియడంతో సాంకేతిక కారణాలతో సుప్రీంకోర్టు ఆ పటిషన్‌ను కొట్టివేసింది
- సుప్రీంకోర్టు ఆదేశాలతో అన్ని భాగస్వామ్య వర్గాలు, రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటాం
- జనరల్ ల్యాండ్ రిజిస్టర్ 243లో పేర్కొన్న 119 ఎకరాల భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలి
- సర్వే నంబర్ 1, 2 కు సంబంధించి ప్రైవేట్ భూమిపై ఉన్న కోర్టు ఉత్తర్వులకు జీఎల్ఆర్ నంబర్ 243, 255కు ఎలాంటి సంబంధం లేదు

## ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు.. కాంగ్రెస్ ఓటమి ఖాయం: కవిత



2లో

- ఉద్యోగులతో విభేదించిన ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి రాలేదని కవిత వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని విమర్శలు
- ఉద్యోగులు, ఉపాధ్యాయులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపణ
- 630 మండలాలకు 8 మంది పర్మినెంట్ ఎంఈఓలే ఉన్నారని విమర్శ

## పామర్రులో భక్తిశ్రద్ధలతో గణనాథుని వేడుకలు



పామర్రు శ్రీ వార్త న్యూస్ నియోజకవర్గ వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు హిందువులు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో సోమవారంఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, పట్టణంలోని పలు వార్డుల్లో కాలనీల పరిధిలో భక్తులు రంగురంగుల విద్యుత్ దీపాలు, వినూత్న పందిళ్లతో గణనాథుడి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఉదయం నుంచే పూజలు, ప్రత్యేక నైవేద్యాలతో ఆలయాలు, మందిరాలన్నీ భక్తుల కోలాహలంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. స్థానిక 18వ వార్డులో చిన్నారులు దాచుకున్న నవధతో ఏర్పాటు చేసిన బాల గణేష్ మండపంలో ఏర్పాటు చేసిన ఘననాథుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్థానిక నేతలు, అధికారులు వేడుకల్లో ఆయా మండపాలలో పాల్గొని ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బాల గణేష్ మందిరంలో ఏర్పాటు చేసిన నిర్వాహక కమిటీ వారు ప్రత్యేక ప్రసాదాలు అందజేశారు. చిన్నారుల్లో భక్తి భావం పెంపొందే విధంగా నిర్వహించటం అందరి అభినందనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బాల గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ తాడిశెట్టి బాల వెంకటపూర్ణే సత్య తేజ శ్రీనివాస్ జస్వంత్ నాగ్ గాత్రిక్కు నాగ సాహెబ్ రోహిత్ చరణ్ చక్రిక వల్లి సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర హైట్స్ గణపతి మందిరంలో వైభవంగా సరస్వతి దేవి పూజ





ఉయ్యూరు శ్రీ వార్త న్యూస్ వినాయక చవితి పర్వదిన సాయంత్రాన్ని పురస్కరించుకుని రాఘవేంద్ర హైట్స్ అపార్ట్‌మెంట్ గణపతి మందిరంలో పిల్లలతో సరస్వతి దేవి పూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అపార్ట్‌మెంట్‌లోని చిన్నారులందరూ ఉత్సాహంగా పాల్గొని, ఆధ్యాత్మిక శ్రద్ధతో అమ్మవారికి పూజలు జరిపించారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రోచ్ఛారణల నడుమ విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించి, పిల్లలందరికీ విద్యాబుద్ధులు, ఆయురారోగ్యాలు కలగాలని వేద ఆశీర్వచనాలు అందించారు. అనంతరం చిన్నారులను ప్రోత్సహిస్తూ నిర్వాహకులు ప్రతి ఒక్కరికీ సరస్వతి దేవి ఫోటో, పుస్తకాలు మరియు పెన్నులను పంపిణీ చేశారు. పిల్లలలో దైవభక్తిని, విద్యా సంబంధిత విలువలను పెంపొందించేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల అపార్ట్‌మెంట్ వాసులు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు.

## జలదీశ్వర ఆలయ ప్రాంగణంలో వినాయకుని ప్రత్యేక పూజలు

-ఘంటసాలలో హిందూ, ముస్లింలు భాయి భాయి



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ :మండల కేం మండల కేంద్రమైన ఘంటసాలలో వెంచేసి ఉన్న శ్రీ బాలపార్వతీ సమేత జలధీశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో వినాయకుని విగ్రహాన్ని కమిటీ సభ్యులు సోమవారం ఏర్పాటు చేశారు. నవరాత్రుల వేడుకల్లో భాగంగా మొదటి రోజు గ్రామానికి చెందిన షేక్ అక్బర్ బాషా (షామియాన బాషా) – షర్మిల దంపతులు, కుమారుడు ఉమర్ కలసి వినాయకుని పూజాధి కార్యక్రమాల్లో పాల్గొని పీటల పై కూర్చుని అర్చకులు చావలి కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు గ్రామ ప్రముఖులు ఐనపూడి భాను ప్రకాష్, పిఏసీఎస్ చైర్మన్ బండి పరాత్పరరావు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, దోనేపూడి కిషోర్, గేటు రమేష్, అయినపూడి రాజేంద్ర, తుమ్మల రేణు, గొర్రెపాటి సుగుణ భూషణరావు, గొర్రెపాటి శ్రీను, దోనేపూడి బుజ్జి, అయినపూడి విజయ్ కుమార్, అయినపూడి సన్నీ, జొన్నలగడ్డ వెంకటేష్, అరవింద్, బాబూరావు, జొన్నలగడ్డ హరీష్, సోలే శ్రీను, గోగినేని వినయ్, రవితేజ, ధర్మారావు, వేమూరి వెంకటేశ్వరరావు, గొర్రెపాటి సురేష్, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ రామాలయంలో గణనాథునికి పూజలు



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ :మండల పరిధిలోని శ్రీకాకుళం ముదిరాజ్ రామాలయంలో గణనాథుని ప్రతిష్టించి సోమవారం ముదిరాజ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక నైవేద్యాలతో ముదిరాజ్ రామాలయ మండపం నూతన శోభ సంతరించుకున్నది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ముదిరాజ్ కమిటీ సభ్యులు భక్తులు విరిగిగో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు.

# భారత సంస్కృతి సంప్రదాయాలను మరచిపోవడం తగదు!



ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు







హైదరాబాదు శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధిచిన్నతనం నుంచి విద్యతో పాటు పిల్లలు ఆధ్యాత్మిక చింతన కూడా అలవార్చుకోవాలని ప్రముఖ ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు పేర్కొన్నారు. అయన కుటుంబ సభ్యులు హిందూ సాంప్రదాయ బద్ధంగా వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తున్నారు. రాను రాను విదేశాల మోజులో భారత సంస్కృతి సంప్రదాయాలను మరచిపోతున్నారని.. ఇది వారి తప్పు కాదని తల్లిదండ్రులు అందుకు బాధ్యత వహించాలని స్పష్టంచేశారు.ఏ దేశమేగినా ఎందుకాలాడినా, ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైనా పొగడరా నీ తల్లి భూమి భారతిని, నిలుపురా నీజాతి నిండు గౌరవము" అని ప్రముఖ తెలుగు కవి రాయప్రోలు సుబ్బారావు రచించిన అమూల్యమైన దేశభక్తి గేయం మన తెలుగు జాతి ఔనాత్యాన్ని చాటుతోంది. కావున తల్లిదండ్రులు తమ పిల్లలకు మహాకవి మాటలు గుర్తుచేయాలని ఎస్. ఎస్. ఆర్. ప్రభోదించారు

# వైభవంగా గణనాధునికి పూజలు నిర్వహించిన సన్ ఫార్మా జనరల్ మేనేజర్



శ్రీదరమల్లె రవి వెంకట నారాయణ, శ్రీమతి శుభా ప్రవీణ దంపతులు





భారుచ్ (గుజరాత్ )శ్రీ వార్త న్యూస్ ప్రతినిధి భక్తులకు తొలి పండుగ వినాయక చవితి వేడుకలు దేశవ్యాప్తంగా అత్యంత వైభవంగా జరుగుతున్న వేళ గుజరాత్ లోని భారుచ్ లో సన్ ఫార్మా జనరల్ మేనేజర్ మల్లె రవి వెంకట నారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గుజరాత్ రాష్ట్రం భారుచ్ టౌన్ లోని తన నివాసంలో వినాయక నవరాత్రులను ఆయన ఘనంగా ప్రారంభించారు. తొమ్మిది రోజుల పాటు జరగనున్న ఈ నవరాత్రుల్లో భాగంగా మొదటి రోజు గణపతికి పసుపు, కుంకుమ, గరిక, పూలతో అభిషేకం చేసి, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు జరిపారు.ఈ సందర్భంగా రవి వెంకట నారాయణ మాట్లాడుతూ, వినాయక చవితి అంటే కేవలం పండుగ మాత్రమే కాదని, ఐక్యతకు, భక్తికి ప్రతీక అని అన్నారు. ప్రతి ఏటా కుటుంబ సభ్యులతో కలిసి గణనాధుని పూజించడం ఆనవాయితీగా వస్తుందని, ఈ ఏడాది మరింత భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు.విఘ్నాలు తొలగించే వినాయకుని ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, దేశం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.పూజా కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పాల్గొన్నారు.

## చిట్టి చేతులతో చేసిన మట్టి గణపతికి ప్రత్యేక పూజలు



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ :మండల పరిధిలోని గోటకం బీ కాలనీలోని 18వ నెంబర్ రోడ్డులో చిన్నారులు స్వయంగా చేసిన మట్టి గణపతికి సోమవారం విశేష పూజలు నిర్వహించారు. జడ్పీ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న కె.వసంత్ మట్టితో వినాయకుని తయారు చేయగా స్నేహితులు సహకరించారు. విద్యార్థుల ఉత్సాహాన్ని చూసిన తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహిస్తూ మండపాన్ని ఏర్పాటు చేసి వారితోనే బాల గణపతికి ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందించారు. విద్యార్థులు ఎస్.తేజ, జి.జస్వంత్, జి.మౌనిక, జి.అర్చన, జి.హర్షశ్రీ, టి.భావనారుషి, ఎస్.నాగమల్లేశ్వరరావు, జి.నాగరాము, జి.వెంకటేశ్వరరావు, ఎస్.వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## లంకపల్లిలో అగ్నిప్రమాద బాధితులకు రూ. 60 వేల విలువైన సాయం



ఘంటసాల, శ్రీవార్త న్యూస్: మండలంలోని, లంకపల్లి గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన అగ్ని బాధితులు షేక్ సలీం, మహమ్మద్ రఫీ కుటుంబాలకు మాడెం నాగరాజు, స్నేహితులు సహకారంతో



సోమవారం రూ.54 వేల విలువైన ఆర్థిక, సామగ్రి అందించారు. రెండు కుటుంబాలు తలదాచుకునేందుకు షెడ్లు నిర్మించుకోవడానికి గాను రేకులు, సిమెంట్ స్తంభాలు, ఐరన్ పైపులు, కర్రలను సమకూర్చారు. నిర్మాణం ప్రారంభించాక పనుల ఖర్చుల కోసం ఇరు కుటుంబాలకు చెరొక రూ. 3 వేలు చొప్పున మొత్తం రూ.6 వేలు నగదు రూపంలో అందించనున్నట్లు దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కో–ఆప్షన్ సభ్యులు అబ్దుల్ శుకూర్, మాడెం నారాయణ, మొత్కూరు వెంకటేశ్వరరావు, కొల్లూరు నాగేశ్వరరావు, పరిశే ప్రసాద్, నడుకుదిటి జనిష్ కుమార్, కుంపటి పసిబాబు, పరిశే ఏడుకొండలు, మోత్కూరు శివరామకృష్ణ, కాకిత రామకృష్ణ తదితర మిత్రులు పాల్గొన్నారు. బాధితులకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైజేఆర్ కళాశాలలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు




మచిలీపట్నం శ్రీవార్త న్యూస్భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని స్థానిక వైజేఆర్ డీఎంఎస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఢ పాలిటెక్నిక్ లో ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బెల్ కంపెనీ మేనేజర్ శ్రీ రవి తేజ మాట్లాడుతూ భారతదేశ ఇంజనీరింగ్ రంగ అభివృద్ధికి సర్ విశ్వేశ్వరయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విద్యార్థులు చదువుతో పాటు వివిధ రంగాలలో నైపుణ్యాలను సంపాదించుకోవాలని, తద్వారా ఉద్యోగ అవకాశాలు త్వరగా లభిస్తాయని సూచించారు.అనంతరం ఇంజనీర్స్ డే సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగజ్యోతి, డిప్లొమా ఇంచార్జ్ డాక్టర్ నాంచారయ్య, డిసిప్లిన్ కమిటీ ఇంచార్జ్ డాక్టర్ అమర్ నాగేంద్రం, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందీలో దొడ్డాక మోక్షజ్ఞ విశేష ప్రతిభ






మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ జాతీయ బాష హిందీలో విశేష ప్రతిభ చూపిన దొడ్డాక మోక్షజ్ఞ మూడు ప్రతిభ పురస్కారాలు సాధించింది. 'స్వతంత్ర భారతజాతి సమైక్య సంక్షేమ దినోత్సవంగా'77వ హిందీ జయంతి కార్యక్రమాన్ని స్థానిక భారతీ హిందీ మహా విద్యాలయ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోక్షజ్ఞకి పురస్కారాలు అందచేశారు. వై.వి. నాగభూషణరావు, యర్రంశెట్టి మోహనసింధు, డా.ఇంద్రజానాయుడు తలుపుల, శ్రీమతి రజియా బేగమ్, 'గోస్వామి' పలాస్త్రీ అధినేత డా. యర్రా సుబ్రహ్మణ్యం, భారతీ హిందీ మహా విద్యాలయం ట్రస్ట్ కరస్పాడెంట్ ఓ ప్రిన్సిపాల్ శ్రీమతి సిహెచ్. విజయభారతి తదితరులు మాట్లాడుతూ, ప్రతి పౌరుడు ప్రాదేశిక, మాతృ భాషలతో పాటు జాతీయ జీవన వ్యవహారాలకు ప్రాతినిధ్యం వహించగల జాతీయ భాషను నేర్చుకోవాలి అని పేర్కొన్నారు. మొక్షజ్ఞ తండ్రి విశ్వనాధ రాఘవన్ ప్రముఖ హిందీ అధ్యాపకులు.వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతుల ప్రదానము ఘనంగా జరిగింది.హిందీ భాషాభిమానులు, ప్రచారకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గంతో జిల్లా అధ్యక్షులు తాతినేని బీజేపీ కిసాన్ మోర్చా మండల కమిటీలు నియామకం.



అవనిగడ్డ సెప్టెంబర్ 15 శ్రీ వార్త అవనిగడ్డ లో ూ1 మార్ట్ పైన గల అక్షర ఫంక్షన్ హాల్ నందు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ సారధ్యంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు కిసాన్ మోర్చా అవనిగడ్డ నియోజక వర్గ ఇంచార్జి కొండవీటి రామకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని 6 మండలాల కిసాన్ మోర్చా మండల కమిటీ లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్ కిసాన్ మోర్చా జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు శౌంఠి అయ్యప్ప సమక్షంలో పార్టీ మండల అధ్యక్షులచే నియామక పత్రాలు ఇచ్చి ఘనంగా సత్కరించడమైనది,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్ మాట్లాడుతూ కిసాన్ మోర్చా మండల అధ్యక్ష పదవి చాలా కీలక మైనదని మనం మన పార్టీ ద్వారా రైతులకు అండగా ఉంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు చేసే అభి వృద్ధి కార్యక్రమాలు తెలియ జేస్తూసహకరించాలని,కేంద్ర ప్రభుత్వం కిసాన్ క్రెడిట్ కార్డు, సాయిల్ హెల్త్ కార్డు,పి ఎం కిసాన్ సమ్మాన్ నిధి, పసల్ భీమా యోజన,బిందు సేద్యం రైతులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలియజేశారు,పంటలకు మద్దతు ధర , సహజ సాగు పద్ధతులు, ఆధునిక సాంకేతికత మరియు పంట మార్పిడి విధానాలపై అవగాహన సదస్సులు నిర్వహించడం. విత్తనాలు, ఎరువుల లభ్యత, విద్యుత్ సరఫరా, పంట నష్టపరిహారం వంటి స్థానిక రైతు సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు ఇవ్వడం మరియు నిరసనలు చేపట్టడం.చెయ్యాలని కమిటీ సభ్యులకు సూచించారు,జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల రామాంజనేయులు ఈ నెల 17 నుంచి వచ్చే నెల 17 వరకు ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా జరుగనున్న సేవా సంకల్ప అభియాన్ లో చేయవలసిన కార్యక్రమాల గురించి వివరించారు,ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజక వర్గ మండల అధ్యక్షులు సోబిల ఏడు కొండలు,గుడివాక శివాజీ,ఫణి హరి ప్రసాద్ లు పాల్గొని కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఘంటసాల మండలం అగ్నిహోత్రం జయ ప్రకాష్,చల్లపల్లి మండలం కొత్తా శ్రీనివాసరావు,మోపిదేవి మండలం యార్లగడ్డ రామకృష్ణ, అవనిగడ్డ మండలం బచ్చు మురళీ కృష్ణ,నాగాయలంక మండలం బండ్రెడ్డి భాస్కర రావు,కోడూరు మండలం తోట వెంకట శ్రీను బాబు లను నియమిస్తూ నియామక పత్రాలు అందజేసారు,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పామర్తి రామకృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు భోగాది చంద్రశేఖర్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి భూపతి సుబ్రహ్మణ్యం,నియోజక వర్గ కో కన్వీనర్ జిల్లా ాx= కన్వీనర్ తుంగల వెంకటగిరి, మేరుగ రణధీర్,బీజేపీ సీనియర్ మహిళా నాయకురాలు బచ్చు విజయలక్ష్మి లు పాల్గొన్నారు.

## మాట్లాడుతున్న బడుగు రాజేష్
## హెచ్ఐవి టిబి వంటి వ్యాధులపై అవగాహన ఉండాలి



అవనిగడ్డ సెప్టెంబర్ 15 శ్రీ వార్త ప్రభుత్వ డిగ్రీ కళాశాల అవనిగడ్డ లో ప్రిన్సిపాల్ డాక్ట ర్ కె.సుజాత అధ్యక్షతన రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డా .ఏ. వీర కుమారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ సహకారం తో గ్రామాలలో సమగ్ర ఆరోగ్య ప్రచార రథం ద్వారా హెచ్ఐవి /ఎయిడ్స్ మరియు సుఖ వ్యాధులు, టీబీ గురించి అవగాహన కల్పించాలన్నారు.బడుగు రాజేష్ జోనల్ సూపర్వైజర్ మంగళవారం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెచ్ఐవి గురించి తెలుసుకొని ఆరోగ్యకరమైన జీవన విధానం పొందాలని కోరారు, ప్రతి విద్యార్థి నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ అథారిటీ వారి రిస్క్ అసెస్మెంట్ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి తన ఆరోగ్య స్థితి తెలుసుకోవాలని తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో అర్జునరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఐసీటీసీ టెస్టింగ్స్ చేయంచుకోవాలని, అదే విధముగా హెచ్ఐవి ఎలా వస్తుంది, ఎలా రాదు విషయం అనే విషయాన్ని అందరూ తెలుసుకోవాలి అని వివరించారు .చేయి చేయి కలపండి హెచ్ఐవి ని అరికట్టండి అనే నినాదాన్ని ఇచ్చారు . హెచ్ఐవి/ఎయిడ్స్ అవగాహన: మనందరి బాధ్యత అని తెలిపే కరపత్రాలను విద్యార్థులకు పంచారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ కె .అజయ్ కుమార్ , ఎల్ బ్ల్యూఎస్ స్వచ్ఛంద సభ్యులు దివ్య, కోటేశ్వరమ్మ అధ్యాపకులు, విద్యార్థు లు పాల్గొనడం జరిగింది.

## కలెక్టర్ ను దుశ్శాలువాతో సత్కరిస్తున్న విక్కుర్తి
## కృష్ణాజిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విక్కుర్తి



అవనిగడ్డ సెప్టెంబర్ 15 శ్రీ వార్త ఇటీవల అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్‌గా నియమితులైన విక్కుర్తి శ్రీనివాసరావు మచిలీపట్నం కలెక్టరేట్‌లో కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు దుశ్శాలువ కప్పి సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం అవనిగడ్డ నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను విక్కుర్తి శ్రీనివాసరావు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.విక్కుర్తి ప్రస్తావించిన సమస్యలపై కలెక్టర్ డి.కె. బాలాజీ సానుకూలంగా స్పందించారు. సంబంధిత అంశాలను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి త్వరలోనే అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం తరుపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## సచివాలయాలు తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే మండలి
## గ్రామ సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



అవనిగడ్డ సెప్టెంబర్ 15 శ్రీ వార్త గ్రామ సచివాలయాలను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం అవనిగడ్డలోని గ్రామ సచివాలయాలు-1,3,4 కార్యాలయాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఆయా కార్యాలయాల్లో సిబ్బంది హాజరు, పనితీరు పరిశీలించారు. ఎన్టీఆర్ పింఛన్ భరోసా దరఖాస్తుల స్వీకరణ, నమోదు తీరు పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతన పింఛన్లు మంజూరు చేస్తున్న నేపథ్యంలో పేదల దరఖాస్తుల నమోదు బాధ్యతాయుతంగా చేయాలని సూచించారు. కార్యాలయం, ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో శ్రద్ధ, అంకితభావంతో పని చేయాలని సూచించారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని స్పష్టం చేశారు. ఆయన వెంట నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, తహసీల్దార్ బీ.అంకాలు, ఇంచార్జి ఎంపీడీఓ వనజ ఉన్నారు.

## ఆన్‌లైన్‌లో నమోదు కాని మరణ ధ్రువపత్రాలతో అర్హులైన వితంతు పెన్షన్ లబ్ధిదారులకు ఇబ్బందులు

**-2024లో సాంకేతిక సమస్యతో నిలిచిపోయిన 18 మంది డెత్ రిజిస్ట్రేషన్లు**

**-పెన్షన్ దరఖాస్తు గడువు ముగుస్తున్నా పరిష్కారం చూపని అధికారులు**

**-ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి అర్హులకు న్యాయం చేయాలి: తాడికొండ చిన్నా**

ఘంటసాల, శ్రీవార్త న్యూస్ :2024లో సాంకేతిక సమస్య కారణంగా ఆన్‌లైన్‌లో నమోదు కాని మరణ వివరాల కారణంగా అర్హులైన వితంతు పెన్షన్ లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) ఆవేదన వ్యక్తం చేశారు. ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామ పంచాయతీ పరిధిలో 2024లో 18 మంది మరణాల వివరాలు సాంకేతిక కారణాలతో ఆన్‌లైన్‌లో నమోదు కాలేదని, అయితే అప్పట్లో సంబంధిత వివరాలను మాన్యువల్‌గా నమోదు చేసినట్లు తెలిపారు. శ్రీకాకుళం గ్రామపంచాయతీ కార్యదర్శి సంబంధిత ఉన్నతాధికారులకు సమర్పించిన అధికారిక లేఖలో కూడా 2024 మే 1 నుంచి డిసెంబర్ 31 వరకు నమోదైన మరణ వివరాలను సాంకేతిక సమస్య కారణంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయలేకపోయినట్లు పేర్కొన్నారని తాడికొండ చిన్నా తెలిపారు. సంబంధిత మరణ వివరాలను మాన్యువల్‌గా నమోదు చేయడంతో పాటు, ఫామ్ నెంబర్ .2 కూడా సమర్పించినట్లు అధికారిక రికార్డుల్లో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం ఆయా కుటుంబాల్లోని అర్హులైన మహిళలు వితంతు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో ఆన్‌లైన్ డెత్ సర్టిఫికెట్ అందుబాటులో లేకపోవడం తీవ్ర సమస్యగా మారిందన్నారు. ఆన్‌లైన్‌లో మరణ ధ్రువపత్రం లేకపోతే పెన్షన్ దరఖాస్తుల పరిశీలన సమయంలో అర్హత ఉన్నప్పటికీ దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**అధికారుల చుట్టూ తిరుగుతున్న బాధితులు**

సమస్య పరిష్కారం కోసం బాధిత కుటుంబాలు గ్రామపంచాయతీ అధికారులను సంప్రదిస్తే మండల స్థాయిలో ఎంపీడీవోను సంప్రదించాలని, అక్కడి నుంచి జిల్లా స్థాయి అధికారులను, మరింతగా రాష్ట్ర స్థాయి కార్యాలయాన్ని సంప్రదించాలని సూచిస్తున్న పరిస్థితి నెలకొందని తాడికొండ చిన్నా పేర్కొన్నారు.అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల అసలు సమస్య పరిష్కారం కాకుండా అర్హులైన పేద కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. గడువు ముగిసేలోపు పరిష్కారం చూపాలి. వితంతు పెన్షన్ దరఖాస్తుల గడువు రేపటితో ముగియనున్న నేపథ్యంలో, ఆన్‌లైన్ డెత్ సర్టిఫికెట్ లేకపోవడం వల్ల అర్హులైన లబ్ధిదారులు పెన్షన్‌కు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని తాడికొండ చిన్నా ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా, స్థాయి ఉన్నతాధికారులు ఈ సమస్యను ప్రత్యేక అంశంగా పరిగణించి తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. 2024లో సాంకేతిక సమస్య కారణంగా ఆన్‌లైన్‌లో నమోదు కాని 18 మంది మరణాల వివరాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం ఆన్‌లైన్ డెత్ రిజిస్ట్రేషన్/మరణ ధ్రువపత్రాల సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పెన్షన్ దరఖాస్తుల గడువు ముగిసేలోపు సంబంధిత శాఖల మధ్య సమన్వయం కల్పించి, ఆన్‌లైన్ సాంకేతిక సమస్య కారణంగా అర్హత కలిగిన ఒక్క లబ్ధిదారుడు కూడా పెన్షన్ కోల్పోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తాడికొండ చిన్నా ఉన్నతాధికారులను కోరారు.

## రవిరామ్ ప్రైవేట్ లిమిటెడ్ వేదికగా వైభవంగా శ్రీ గణపతి నవరాత్రులు ప్రారంభం



విజయవాడ శ్రీ వార్త న్యూస్ నగరంలోని గాంధీనగర్ న్యూ ఇండియా హోటల్ సెంటర్, ఐలాపురం హోటల్ ఎదురుగా ఉన్న రవిరామ్ ప్రైవేట్ లిమిటెడ్ వేదికగా శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్, మా ఆర్ట్స్, మా మిత్ర మండలి సంయుక్త ఆధ్వర్యంలో పది రోజుల పాటు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని చాటుతూ పూర్తిగా మట్టితో తయారు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ప్రతిమను ప్రతిష్ఠించారు.ఉత్సవాల తొలిరోజు ఉదయం 9.15 గంటలకు గోపూజతో పాటు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు గకార గణపతి సహస్రనామ అర్చనను విశేషంగా చేపట్టారు.గౌరవ అధ్యక్షులు చింతల రామారావు(చంటి) పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ నవరాత్రి ఉత్సవాల్లో ప్రతిరోజూ గోపూజ, నిత్యార్చన, తీర్థప్రసాద గోష్టితో పాటు వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు, హోమాలు, అమ్మవారి కుంకుమార్చనలు నిర్వహించనున్నారు.విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని పలు గణపతి మండపాలను ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా



ఉమామహేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు చింతల రవికుమార్ (చంటి), మా మిత్ర మండలి చింతల రామారావు (బాబీ)తో కలిసి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, భక్తిశ్రద్ధలతో గణపతి మహోత్సవాలను నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు. ముఖ్యంగా పది రోజుల పాటు భక్తులకు అన్నదానం, వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మా ఆర్ట్స్ చంటి, మా మిత్ర మండలి బాబీతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమాజంలో స్ఫూర్తిదాయకమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు.వినాయక చవితి వేడుకల్లో చిన్నారులు, యువత, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావడం మన సంప్రదాయాల గొప్పతనానికి నిదర్శనమన్నారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మట్టి వినాయక ప్రతిమను ప్రతిష్ఠించడం అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని గణనాథుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి పూజా కార్యక్రమాల్లో మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు, జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు, కాంగ్రెస్ నాయకులు ఆకుల శ్రీనివాసు,ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు చలసాని ఆంజనేయులు దంపతులు, విజయవాడ మహానగర్ గణేష్ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు చింతల రవికుమార్ చంటి దంపతులు, మా మిత్ర మండలి చింతల రామారావు బాబీ, 31వ డివిజన్ టీడీపీ ఉపాధ్యక్షులు అడబాల కృష్ణాజి దంపతులు, నాగుల్ మీరా, మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, బండి పుణ్యశీల, శ్యాం ప్రసాద్, యలకల చలపతిరావు, లాకా వెంగళరావు యాదవ్, కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్, ఏపీ గణేష్ ఉత్సవ సమితి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎండూరి కిషోర్ దంపతులు, జిల్లా కార్యదర్శి సానా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.పూజా కార్యక్రమాల అనంతరం ముఖ్య అతిథులను నిర్వాహకులు శాలువాలతో సత్కరించి, గణపతి చిత్రపటంతో పాటు స్వామివారి ప్రసాదాలను అందజేశారు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గణనాథుని దర్శించుకున్నారు. విచ్చేసిన ప్రతి భక్తునికి నిర్వాహకులు ప్రసాదంతో పాటు అన్నవితరణ అందించారు.

## మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మండలి తదితరులు

**నాణ్యతా ప్రమాణాల్లో రాజీలేకుండా పని చేయాలి**

**ఇంజనీరింగ్ అధికారులకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదేశాలు**

**సర్ ఆర్ధర్ కాటన్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, కే.ఎల్.రావులను స్ఫూర్తిగా తీసుకోవాలి**

**ఘనంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య 166వ జయంతి వేడుకలు, ఇంజనీర్స్ దినోత్సవ వేడుకలు**

**ఎమ్మెల్యే సత్కారం అందుకున్న డీఈఈ పగడాల సురేష్**

**ఉత్తమ పనితీరుకు ప్రశంసాపత్రాలు, పోటీలో విజేతలకు నగదు బహుమతులు అందించిన ఎమ్మెల్యే**




అవనిగడ్డ సెప్టెంబర్ 15 శ్రీ వార్తఅభివృద్ధి పనుల నాణ్యతా ప్రమాణాల్లో ఇంజనీరింగ్ అధికారులు రాజీపడకుండా పని చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం అవనిగడ్డ ఎంపీడీఓ కార్యాలయంలో సుప్రసిద్ధ సివిల్ ఇంజనీర్ భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 166వ జయంతి వేడుకలు, జాతీయ ఇంజనీర్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పంచాయతీ రాజ్ శాఖ అవనిగడ్డ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ విచ్చేసి విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖలోని ఇంజనీరింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్ళలకు లొంగకుండా నిబంధనల ప్రకారమే పని చేయాలని స్పష్టం చేశారు. నాణ్యతా ప్రమాణాలతో పనిచేసే ఇంజనీర్లు మాత్రమే ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటారన్నారు. దేశం గర్వించదగ్గ మహోన్నత ఇంజనీర్లు సర్ ఆర్ధర్ కాటన్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, కే.ఎల్.రావు అంకితభావంతో ప్రాజెక్టులు నిర్మించి దేశ ప్రగతికి బాటలు వేశారన్నారు. వారి స్ఫూర్తితో నేటి యువ ఇంజనీర్లు ప్రజల్లో గుర్తింపు తెచ్చుకునేలా పని చేయాలని పిలుపునిచ్చారు. రహదారుల నిర్మాణంలో నిబంధనలకు కీలక ప్రాముఖ్యత ఇచ్చి, నాణ్యతా ప్రమాణాలతో పది కాలాల పాటు నిలిచే రహదారులు నిర్మించాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా నామినేషన్ విధానంలో మంజూరయ్యే నిధులతో చేసే అభివృద్ధి పనుల్లో అధికారులు, సిబ్బంది ఖచ్చితంగా నిబంధనలు, నాణ్యతా ప్రమాణాలు నూరు శాతం పాటించి ప్రజలకు పటిష్టమైన రహదారులు అందించి, ప్రభుత్వ లక్ష్యాన్ని సాకారం చేయటంతో పాటు, తమ నిరంతర ప్రయత్నంతో ప్రభుత్వం కేటాయించే నిధులకు సార్ధకత చేకూర్చాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్ బాబును ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఉత్తమ పనితీరు కనబరిచిన ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ప్రశంసా పత్రాలు, ఈ వేడుకలు సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఎంపీపీ తుంగల సుమతి, తహసీల్దార్ బీ.అంకాలు, ఇంచార్జి ఎంపీడీఓ వనజ, పంచాయతీ రాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్, ఏఈఈలు బొప్పన శ్రీనివాసరావు, సీహెచ్ బ్రహ్మానంద బాబు, వి.విజయకుమార్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# భూ పరిపాలన సీసీఎల్ఏలో 'భూ' బకాసురుల రాజ్యం
# నిరుపేద రైతుల ఆవేదనను పట్టించుకోని వైనం




హైదరాబాద్ సెప్టెంబర్ 15 హైదరాబాద్‌లోని సీసీఎల్ఏ కార్యాలయం అన్నదాతల పాలిట కన్నీటి కాసారంగా మారుతోంది. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని తాటినగర్ గ్రామానికి చెందిన పెరుగు కమలాబాయి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, తమ భూమి సమస్యపై దరఖాస్తులు పెట్టుకున్న ఫైళ్లను ఏ పాత లోకంలో పాతిపెట్టారని, ఏ ప్రాజెక్టులలో, ఏ చేతబుట్టలో పారేశారని మండిపడ్డారు. భూ సమస్యల పరిష్కారం కోరుతూ వస్తున్న నిరుపేద రైతుల దరఖాస్తులను అధికారులు తుంగలో తొక్కుతూ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఏళ్ల తరబడి కాళ్లరిగేలా తిరుగుతున్నా బాధితులకు న్యాయం దక్కకపోగా, వారి ఉసురు పోసుకుంటున్నారనే ఆరోపణలు ఉధృతమవుతున్నాయి. మరోవైపు, పారదర్శకతకు ప్రతీకగా నిలవాల్సిన ఆర్టీఐ చట్టాన్ని సీసీఎల్ఏలోని కొందరు పీఐవోలు పూర్తిగా అపహాస్యంపాలు చేస్తున్నారు. కార్యాలయంలోని అవకతవకలపై సమాచారం కోరితే, తమ అక్రమాలు బట్టబయలవుతాయన్న పచ్చకామెర్ల రోగి చూపుల భయంతో దరఖాస్తులను అక్కడే పరిష్కరించకుండా తిరిగి జిల్లా కలెక్టరేట్లకు బదలాయిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. బాధితులను నిలువునా మోసం చేస్తున్న ఈ దుర్మార్గపు కుట్రలపై ప్రజా సంఘాలు భగ్గుమంటున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు స్పందించి, బాధ్యతను గాలికొదిలి నిరుపేదలను వేధిస్తున్న ఆనాథ అధికారులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.౦

# సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలి

**బీజేపీ మండల అధ్యక్షుడు బైకాని మహేందర్ యాదవ్ డిమాండ్**



మల్లంపల్లి సెప్టెంబర్ 15 సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించాలని బీజేపీ మల్లంపల్లి మండల అధ్యక్షుడు బైకాని మహేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మల్లంపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్‌కు బీజేపీ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా మహేందర్ యాదవ్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటం, ఎందరో ఉద్యమకారులు, అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ విముక్తి పొందిందన్నారు. ఇలాంటి చారిత్రక ఘట్టాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, సెప్టెంబర్ 17ను తెలంగాణ చరిత్రలో కీలకమైన దినంగా గుర్తించి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బండి బాబు, జనరల్ సెక్రటరీ ఎండిగా రాజు, మండల కార్యదర్శి పోతరాజు సంపత్, బయ్య రాజేందర్, గుగులోత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియాతో మాట్లాడుతున్న యువ న్యాయవాది గౌతమ్
# మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం

**సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తక్షణమే సమాధానం చెప్పాలి**



అవనిగడ్డ సెప్టెంబర్ 15 శ్రీ వార్త ఆంధ్రప్రదేశ్‌లో వేలాది మంది నిరుద్యోగ యువత పగలు, రాత్రి కష్టపడి చదువుకుని ఉపాధ్యాయ ఉద్యోగం సాధించాలనే నిబద్ధతతో రాసిన మెగా డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియను అవినీతిమయం చేసి, 'దగా డీఎస్సీ'గా మార్చారని యువ నేత యువ న్యాయవాది బడే గౌతమ్ అన్నారు. గౌతమ్ మంగళవారం మీడియాతో మాట్లాడుతూముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఆయన కుమారుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ నియామక ప్రక్రియలో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహించాలని, స్పోర్ట్స్ కోటా మరియు మెరిట్ జాబితాలో భారీ అక్రమాలు జరిగాయని, అసలైన క్రీడాకారులకు మరియు బంగారు పతకాలు సాధించిన ప్రతిభావంతులకు అన్యాయం చేసి, నకిలీ సర్టిఫికెట్లు, కేవలం పాల్గొన్న పత్రాలు ఉన్నవారికి ఉద్యోగాలు కట్టబెట్టడం పైసల దందాను స్పష్టంగా చూపుతోందని గౌతమ్ తీవ్రంగా విమర్శించారు. అర్హత సాధించని అభ్యర్థులకు, నిబంధనలకు విరుద్ధంగా జాబితాలో స్థానం కల్పించడం వెనుక ఎవరి హస్తం ఉందో ప్రభుత్వం స్పష్టం చేయాలని, క్వశ్చన్ బ్యాంక్‌ను యాక్సెస్ చేసిన వ్యక్తులు మెరిట్ లిస్ట్ టాప్‌లో రావడం, వ్యవహారం బయటపడగానే పేర్లు తొలగించడం ద్వారా అక్రమాలు జరిగాయని స్పష్టమవుతోందని గౌతమ్ వివరించారు. వివాదం చెలరేగుతుంటే లోకేష్ స్వయంగా మీడియా ముందుకు వచ్చి స్పష్టత ఇవ్వకుండా, అధికారులను ముందు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని, నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకున్న ఈ డీఎస్సీ కుంభకోణంపై సీబీఐ (జదీ×) లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర విచారణ జరిపించాలని గౌతమ్ డిమాండ్ చేశారు,

# మచిలీపట్నం సాగర తీర విజయ గణపతిని దర్శించుకున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

**మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ హాసిం బేగ్**



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ మచిలీపట్నం సాగర తీరాన ఏర్పాటు చేసిన విజయ గణపతి విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ హాసిం బేగ్ మర్యాదపూర్వకంగా కలిశారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మచిలీపట్నం బీచ్ లో భారీ విజయ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సముద్ర తీరాన సుందరంగా అలంకరించిన గణనాథుని విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ విగ్రహ దర్శనానికి గవర్నర్ విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గవర్నర్ ను కలిసిన డాక్టర్ హాసిం బేగ్ ఆయనకు స్వాగతం పలికి, మైనార్టీ వెల్ఫేర్ కార్పొరేషన్ తరఫున జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మత సామరస్యానికి ప్రతీకగా అన్ని మతాల పండుగలను కలిసికట్టుగా జరుపుకోవడం హర్షణీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# చిరు వ్యాపారులకు వర్షం షాక్
# (ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు)



హైదరాబాదు, శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి )ఎంతో ఆనందోత్సహాలతో వినాయక చవితి ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించాలని భక్తులు, వ్యాపారస్తులు భావించారు. అయితే వర్షం కారణంగా భక్తుల ఆశలకు



నీరుచల్లినాట్లయింది. సరైన బేరాలు లేక వినాయకుని పత్రి, పూలు, పళ్ళు బయట పరవేశారు. చిరు వ్యాపారులు భారీగా నష్టపోయారు. వర్షంతో సరైన సమయాలకు పూజలకు వెళ్ళలేక పూజారులు,తమ ఇళు ్ళ, కాలనీల వద్ద సకాలంలో పూజలకు ఏర్పాట్లు చేయటంలో కుటుంబాల వారు పలు ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం పూజలు అర్ధరాత్రి దాటి ఒంటి గంటయినా పూజలు పూర్తి చేయలేక పోయారు.

# విజయగణపతి దర్శనం, ప్రత్యేక పూజల అనంతరం గవర్నర్ మంగినపూడి నుంచి రోడ్డు మార్గంలో విజయవాడకు తిరుగు ప్రయాణమయ్యారు.

**పూజలు చేస్తున్న మండలి రాజా**

**గ్రామాలు పాడి పంటలతో వర్ధిల్లి ప్రజలు సుభిక్షంగా జీవించాలి**

**వినాయక చవితి ఉత్సవాలలో మండలి వెంకట్రామ్**



అవనిగడ్డ సెప్టెంబర్ 15 శ్రీ వార్త విఘ్నాధిపతి గణనాధుడు సకల విఘ్నాలు తొలగించి గ్రామాలు పాడి పంటలతో వర్ధిల్లి ప్రజలు సుభిక్షంగా జీవించాలని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. అవనిగడ్డ మండలంలో వాడవాడలా ఘనంగా జరిగిన వినాయక చవితి వేడుకలలో మండలి వెంకట్రామ్ ముఖ్య అతిధిగా విచ్చేసి చవితి పూజలు రెండవ రోజు మంగళవారం నిర్వహించారు. అవనిగడ్డ, పులిగడ్డ, కొత్తపేట గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీల పెద్దలు, యువకులు చవితి పందిళ్లు ఏర్పాటు చేసి భారీ గణనాధుని విగ్రహాలు ఏర్పాటు చేసి ప్రత్యేక అలంకరణ చేసి అర్చకులచే పూజలు జరిపించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ గణపయ్య రూపాలను దర్శించుకుని పూజలు జరిపించుకున్నారు. కమిటీల పెద్దలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఆయా పందిళ్ళ వద్దకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి చవితి వేడుకలలో భాగస్వాములు అయ్యారు. అనంతరం అవనిగడ్డ వంతెన సెంటరులోని అభయ ఆంజనేయ స్వామి వారి దేవాలయాన్ని మండలి వెంకట్రామ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. అవనిగడ్డ సీఐ యువకుమార్ చవితి పందిళ్ళలో జరిగిన వినాయక చవితి వేడుకల్లో పాల్గొని పూజలు జరిపించుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు (చిన్నా), ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, పెద్దలు బొప్పన కాశీ విశ్వేశ్వరరావు, టీడీపీ, జనసేన పార్టీ నాయకులు గుడివాక శివరావు, గరికపాటి హరిబాబు, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, చెన్ను శివాజీ, మండలి బలరాం, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నార

# సాగర తీర మహాగణపతిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్

**మంగినపూడి సాగర తీరంలో 63 అడుగుల సప్తమృత్తిక విజయగణపతికి ప్రత్యేక పూజలు**





మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.



అబ్దుల్ నజీర్ మంగళవారం మంగినపూడి సాగర తీరంలో ఏర్పాటు చేసిన మహాగణపతి ఉత్సవాలకు హాజరై 63 అడుగుల సప్తమృత్తిక విజయగణపతిని దర్శించుకున్నారు. విజయవాడ నుంచి మంగళవారం సాయంత్రం రోడ్డు మార్గంలో మంగినపూడి బీచ్‌కు చేరుకున్న గవర్నర్‌కు వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర గవర్నర్, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని విజయగణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు గవర్నర్‌కు ఆశీర్వచనాలు అందించారు. మంగినపూడి సాగర తీరంలో నిర్వహిస్తున్న మహాగణపతి ఉత్సవాల విశేషాలను గవర్నర్‌కు నిర్వాహకులు వివరించారు. 63 అడుగుల సప్తమృత్తికతో రూపొందించిన విజయగణపతి విగ్రహాన్ని గవర్నర్ ఆసక్తిగా పరిశీలించారు. గవర్నర్ పర్యటన సందర్భంగా రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, బందరు పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్, పెడన, పామర్రు, గుడివాడ నియోజకవర్గాల శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, వెనిగండ్ల రాము, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, ఏపీ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసీమ్ బేగ్ బందరు ఆర్డీవో కే సాంబశివరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ చలమలశెట్టి నరసింహారావు, వేమూరి బాలు, కొమరగిరి చంద్రశేఖర్,దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సాంబశివరావు, కార్యక్రమ నిర్వహణ కోఆర్డినేటర్ డిఆర్డిఏ పిడి హరిహరనాథ్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ తదితరులు మంగినపూడి బీచ్ వద్ద గవర్నర్‌కు స్వాగతం పలికారు.



# రీ సర్వే పనులను పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేయాలి...

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత**

**నాన్ కెడస్ట్రాల్ రిసర్వే, ఎంజాయ్మెంట్ రీ సర్వే పనుల పరిశీలన**

జగిత్యాల జిల్లా/కొడిమ్యాల, సెప్టెంబర్ 15, మంగళవారం కొడిమ్యాల మండలం లోని శనివారం పేట్ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీసర్వే, ఎంజాయ్ మెంట్ రీ సర్వే పనులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది, ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉంది, పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో భూమి విస్తీర్ణం ఎంత ఉందని ఆరా తీశారు. సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో రీ సర్వే నిర్వహించాలని సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. ఈ రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు చెప్పారు. సర్వే పూర్తయిన అనంతరం భూ



వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని పేర్కొన్నారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మొదట గ్రామ బౌండరీ పై లైసెన్సుడ్ సర్వేయర్లు, మండల సర్వేలు కలిసి రీ సర్వే చేస్తారని. తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు. జగిత్యాల జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రస్తుతం ఎంజాయ్మెంట్ రీసర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు. నడికుడ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు. రైతులు, గ్రామస్థుల అడిగిన సందేహాలకు తగిన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, మండల సర్వేయర్ , రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వార్త
జాతీయ తెలుగు దినపత్రిక
బుధవారం -16- సెప్టెంబర్ - 2026

# రూ.10 లక్షల కోట్లు.. ముఖేష్ అంబానీ భారీ ప్రకటన




భారతదేశంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) రంగ అభివృద్ధికి రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ భారీ పెట్టుబడిని ప్రకటించారు. వచ్చే ఏడేళ్లలో ఏఐ మౌలిక సదుపాయాలు, డిజిటల్ సేవల నిర్మాణానికి రూ.10 లక్షల కోట్ల (రూ.10 ట్రిలియన్) పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించారు. న్యూఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో కీలకోపన్యాసం చేసిన ముఖేష్ అంబానీ.. దేశాన్ని 'ఇంటెలిజెన్స్ యుగం' వైపు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. "జియో ఇప్పుడు భారతదేశాన్ని ఇంటెలిజెన్స్ యుగంతో అనుసంధానిస్తుంది. ప్రతి పౌరుడికి, ఆర్థిక వ్యవస్థలోని ప్రతి రంగానికి, సామాజిక అభివృద్ధి ప్రతి కోణానికి, ప్రభుత్వ సేవల ప్రతి విభాగానికి మేధస్సును అందించడమే మా ధ్యేయం" అని పేర్కొన్నారు. జియోతో కలిసి రిలయన్స్ చేపట్టనున్న ఈ పెట్టుబడి ప్రణాళిక ఈ ఏడాదిలోనే ప్రారంభమవుతుందని ముఖేష్ అంబానీ తెలిపారు. ఇది కేవలం ఊహాజనిత పెట్టుబడి కాదని, దేశ నిర్మాణం, దీర్ఘకాలిక వ్యూహాత్మక స్థిరత్వం దిశగా ఓపికతో కూడిన క్రమబద్ధమైన ప్రయత్నమని ఆయన వివరించారు. ప్రస్తుతం ఏఐ రంగంలో అతిపెద్ద అడ్డంకులు గణన సామర్థ్య కొరత, అధిక ఖర్చు అని ముఖేష్ అంబానీ అన్నారు. "అద్దెకు ఇంటెలిజెన్స్" మోడల్‌ను భారతదేశం భరించలేదని ఆయన స్పష్టం చేశారు. జియో డేటా ధరలను ఎలా గణనీయంగా తగ్గించిందో, అదే విధంగా ఏఐ సేవల ఖర్చును కూడా తగ్గిస్తుందని తెలిపారు. ఈ లక్ష్యంతో రిలయన్స్ జియో గిగావాట్ స్థాయి డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసి భారతదేశానికి సార్వభౌమ గణన మౌలిక సదుపాయాలను నిర్మించనున్నట్లు వెల్లడించారు. జామ్‌నగర్‌లో బహుళ-గిగావాట్ ఏఐ మౌలిక సదుపాయాల నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని చెప్పారు. ఈ భారీ పెట్టుబడి ద్వారా దేశంలో ఏఐ డేటా సెంటర్లు, క్లౌడ్ మౌలిక వసతులు, డిజిటల్ సేవల విస్తరణ, పరిశోధనాభివృద్ధి కార్యక్రమాలకు ఊతమిస్తుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

# విటమిన్ బి7 ఉండే ఈ ఆహారాలను తీసుకోండి.. జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరుగుతుంది..



మెరిసే, అందమైన, ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. దీని కోసం ఎన్నో రకాల ప్రయత్నాలు కూడా చేస్తూ ఉంటారు. ఖరీదైన నూనెలను, సీరమ్ లను వాడడం, హెయిర్ ప్యాక్ లను వాడడం వంటివి కూడా చేస్తూ ఉంటారు. అయినప్పటికీ చాలా మంది వారు కోరుకున్న జుట్టును పొందలేకపోతున్నారు. జుట్టు అందంగా, ఆరోగ్యవంతంగా ఉండాలంటే హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడడంతో పాటు పోషకాహారాన్ని తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. జుట్టు పెరుగుదలకు విటమిన్ బి7 ఎంతో అవసరం. దీనిని బయోటిన్ అని కూడా పిలుస్తారు. జుట్టు, చర్మం, గోళ్ల ఆరోగ్యానికి ఈ విటమిన్ ఎంతో అవసరం. శరీరానికి విటమిన్ బి7 తగినంత అందినప్పుడు మాత్రమే జుట్టు ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు జుట్టు సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి.

## కోడిగుడ్లు, బాదంపప్పు..

జుట్టు ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు జుట్టు సమస్యలు ఎక్కువగా ఉన్నవారు బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. కనుక బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహరాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహారాల్లో గుడ్డు కూడా ఒకటి. ఇది జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. గుడ్డును ఉడికించి తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. బాదంపప్పులో కూడా బయోటిన్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన కొవ్వులు అంది జుట్టు మెరుస్తుంది. చిలగడదుంపలను తీసుకోవడం వల్ల కూడా జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీనిలో బయోటిన్ తో పాటు బీటాకెరోటీన్ సమృద్ధిగా ఉంటుంది. వీటిని తినడం వల్ల తలచర్మ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

## పాలకూర, చేపలు..

ఆహారంలో భాగంగా పాలకూరను తీసుకోవడం వల్ల అందమైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. పాలకూరను తీసుకోవడం వల్ల బయోటిన్ తో పాటు ఐరన్ కూడా లభిస్తుంది. ఇవి జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. సాల్మన్ చేపలను తీసుకోవడం వల్ల జుట్టు అందంతో పాటు ఆరోగ్యం కూడా పెరుగుతుంది. వీటిలో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు తల చర్మాన్ని తేమగా ఉంచడంతో పాటు జుట్టు మెరిసేలా చేస్తాయి. పొద్దు తిరుగుడు గింజలు కూడా జుట్టు ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో ఎంతో సహాయ పడతాయి. వీటిలో బయోటిన్ తో పాటు విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇవి రెండు కూడా జుట్టు పెరుగుదలకు సహాయ పడతాయి.

## మటన్ లివర్, పుట్ట గొడుగులు..

ఇక అవకాడోలు కూడా పుష్కలంగా బయోటిన్ ను కలిగి ఉంటాయి. వీటిలో ఉండే ఆరోగ్యవంతమైన కొవ్వులు జుట్టు పెరుగుదలకు సహాయపడతాయి. మటన్ లివర్ ను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలంగా బయోటిన్ లభిస్తుంది. దీంతో జుట్టు ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు జుట్టు పెరుగుదల కూడా వేగంగా ఉంటుంది. అరటిపండ్లల్లో కూడా తగిన మోతాదులో బయోటిన్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల జుట్టు బలంగా తయారవుతుంది. పుట్టగొడుగులు కూడా జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో బయోటిన్ తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల జుట్టు మూలాలు దెబ్బతినకుండా ఉంటాయి. ఈ విధమైన ఆహారాలను తీసుకోవడం వల్ల జుట్టు రాలడం తగ్గడంతో పాటు అందమైన, ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# కృత్రిమ మేధ భవిష్యత్తుకు భారత్ దిక్సూచి

ప్రపంచ కృత్రిమ మేధ (ఏఐ) ముఖచిత్రంలో భారత్ కేవలం వినియోగదారు మాత్రమే కాదని, రాబోయే కాలంలో ఏఐ భవిష్యత్తును శాసించే ప్రధాన శక్తిగా అవతరించబోతోందని ఆంత్రోపిక్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ డారియో అమోదే ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో జరిగిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో పాల్గొన్న ఆయన భారత్‌లోని సాంకేతిక నైపుణ్యం, ఏఐ రంగంలో దేశం చూపిస్తున్న వేగాన్ని ప్రశంసించారు. అమెరికా వెలుపల ఆంత్రోపిక్ తన ఉనికిని వేగంగా విస్తరిస్తున్న తరుణంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## భారత్ - ఆంత్రోపిక్.. వ్యూహాత్మక భాగస్వామ్యం

టోక్యో తర్వాత ఆసియాలోనే రెండో కార్యాలయాన్ని బెంగళూరులో ప్రారంభించిన కొద్ది రోజులకే అమోదే ఈ సదస్సులో ప్రసంగించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆంత్రోపిక్ క్లాడ్ ఏఐ వినియోగంలో 5.8% వాటాతో భారత్ రెండో అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. టెక్ రంగ నిపుణురాలు ఇరినా ఘోష్‌ను ఆంత్రోపిక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించింది. ఇన్ఫోసిస్ వంటి దిగ్గజ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఎక్స్-స్టెప్ ఫౌండేషన్, ప్రథమ్, సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ వంటి స్వచ్ఛంద సంస్థలతో కలిసి విద్య, వ్యవసాయం, ఆరోగ్య రంగాల్లో ఏఐ వినియోగంపై దృష్టి సారించింది.




## అపార అవకాశాలు

2023 బ్లెచ్లీ పార్క్ సమ్మిట్ నుంచి ఏఐ సాధించిన పురోగతి అద్భుతమని అమోదే అన్నారు. ఏఐ సామర్థ్యం గురించి వివరిస్తూ 'మనం డేటా సెంటర్లను ఏర్పాటు చేసే దిశగా ఉన్నాం. ఇవి మానవాతీత వేగంతో పనిచేయగల ఏఐ ఏజెంట్లు. వేల ఏళ్లుగా పీడిస్తున్న వ్యాధులను నయం చేయగలవు. కోట్ల మందిని పేదరికం నుంచి విముక్తులను చేయగలవు. ఎన్నో అవకాశాలు సృష్టించగలవు' అన్నారు.

సామర్థ్యంతో పాటు ఏఐ వల్ల కలిగే ప్రమాదాలను కూడా అమోదే స్పష్టం చేశారు. స్వయంప్రతిపత్తిలోని పరివర్తన, ఉద్యోగాల కోత, సాంకేతిక దుర్వినియోగం వంటి సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్ నాయకత్వం వహించాలని ఆయన కోరారు.

## అమోదే ప్రసంగంలోని ముఖ్యాంశాలు

**భారత్‌లో అభివృద్ధి చేసే ఏఐ నమూనాలు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆదర్శంగా నిలుస్తాయి.**

**భారతీయ భాషల్లో ఏఐ మోడళ్లను పరీక్షించేందుకు స్థానిక సంస్థలతో ఆంత్రోపిక్ సహకరిస్తోంది.**

**ప్రపంచ ఏఐ భద్రతా ప్రమాణాలను రూపొందించడంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ పాత్ర కీలకం.**

**ఏఐ వల్ల ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతుంది. అయితే ఆటోమేషన్ వల్ల కలిగే సామాజిక మార్పులను ప్రభుత్వం, కంపెనీలు కలిసి సమన్వయం చేసుకోవాలి.**

# ఇచట కలలు అమ్మబడును!

## సమ్‌థింగ్ స్పెషల్

'నాకొక కల వచ్చింది తెలుసా!' అని చెబితే… 'బ్రహ్మాండంగా ఉంది. ప్లీజ్…ఆ కలను నాకు అమ్ముతావా' అని అవతలి వ్యక్తి అడిగితే నవ్వుకుంటాం. ఇప్పుడు నవ్వులాటగా అనిపించినా ఒకప్పుడు ఇలాంటి సంభాషణలు సహజంగా జరిగేవి. వన్స్ అపాన్ ఏ టైమ్ కొరియాలో కలల క్రయ, విక్రయాలు జోరుగా సాగేవి. అలనాటి అరుదైన సంప్రదాయానికి తిరిగి ప్రాణం పోస్తోంది కొరియన్ ఆర్టిస్ట్ లొంగ్సు పార్క్… ఆరవ శతాబ్దంలో కొరియాలో కలల అమ్మకాలు, కొనుగోళ్లు జోరుగా సాగేవి! కలలలో తమకు అదృష్టాన్ని తెచ్చిపెట్టే శకునాలు ఉంటాయని ఒకప్పుడు కొరియాలో బలంగా నమ్మేవాళ్లు. కల గురించి విన్న వ్యక్తి ఆ కల తనకు ప్రయోజనకరంగా ఉంది అని భావిస్తే, తనకు విక్రయించాల్సిందిగా కలలు కన్న వ్యక్తిని అడగవచ్చు. అమ్మడానికి ఆ వ్యక్తి ఓకే అంటే డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. లేదా విలువైన వస్తువు ఏదైనా ఇవ్వవచ్చు.

## ఎస్… ఆధారాలు ఉన్నాయి!

'అకాడమీ ఆఫ్ కొరియన్ స్టడీస్ ఆర్కైవ్స్'లో కలల అమ్మకాలు, కొనుగోళ్లకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయి. ఉదాహరణకు 1900 సంవత్సరంలో తనకు వచ్చిన కలలో డ్రాగన్, పులి కనిపించిన ఒక వ్యక్తి తన కలను అమ్ముకున్నాడు. అత్యవసరంగా డబ్బు అవసరం ఉండడం వల్లే తన కలను విక్రయించినట్లు ఒప్పంద పత్రంలో ఉంది. కొన్నిసార్లు కలలు అమ్మడానికి ఆ కలల యజమానులు అంగీకరించకపోవచ్చు. తమ కలలు రహస్యంగానే ఉండిపోవాలని అనుకోవచ్చు. తమ కలలను ఇతరులతో పంచుకుంటే వాటి శక్తి తగ్గిపోతుందనుకోవడమే దీనికి కారణం.

## గతం నుంచి వర్తమానంలోకి…

పన్నెండవ శతాబ్దానికి చెందిన కొరియన్ అధికారిక చరిత్ర 'ది హిస్టరీ ఆఫ్ త్రీ కింగ్‌డమ్స్'లో కలల అమ్మకాలకు సంబంధించిన పురాతన కథలు ఉన్నాయి. అలనాటి ఆ పాత సంప్రదాయాన్ని వర్తమానంలోకి తీసుకువచ్చింది లండన్‌కు చెందిన కొరియన్ ఆర్టిస్ట్ లొంగ్సు పార్క్.

## అలా మొదలైంది…

కొన్ని సంవత్సరాల క్రితం లండన్‌లోని ఒక కేఫ్‌లో తన స్నేహితురాలిని కలిసినప్పుడు మాటల మధ్యలో రాత్రి తనకు కలలో టొమాటో సైజ్ బ్లూ బెర్రీ కనిపించిందని చెప్పింది పార్క్. 'ఎంత మంచి కల! నాకు అమ్మేసెయ్' అని ప్రతిపాదించింది ఆ స్నేహితురాలు. పార్క్



స్నేహితురాలు గర్భవతి. గర్భంతో ఉన్న వారికి బ్లూ బెర్రీ కలలో కనిపిస్తే… పండంటి బిడ్డ పుడతాడని కొరియాలో నమ్మకం! తన కలను అమ్మేసింది పార్క్. హోటల్ బిల్‌ను పార్క్ స్నేహితురాలే చెల్లించడంతో డీల్ పూర్తయింది! 'ఇష్ట పూర్వకంగా ఉంటేనే కలల లావాదేవీలు పనిచేస్తాయి' అని చెబుతోంది పార్క్. కొన్ని నెలల తరువాత… పండంటి బిడ్డను కన్నట్లు స్నేహితురాలి నుంచి మెసేజ్ వచ్చింది. దీంతో కొరియన్ సంప్రదాయాలలోని కలల గురించి పార్క్‌కు ఆసక్తి పెరిగింది. ఆ ఆసక్తే కలల వెబ్‌సైట్‌కు శ్రీకారం చుట్టడానికి కారణం అయింది.

## డ్రీమ్ అడ్వర్‌టైజింగ్

మెలకువతో ఉన్నప్పుడే కాదు నిద్రలో ఉన్నప్పుడు కూడా కస్టమర్‌లకు చేరువకావడానికి రకరకాల ప్రయత్నాలు, ప్రయోగాలు చేస్తున్నాయి కొన్ని పెద్ద కంపెనీలు. 'వద్దు బాబోయ్' అనుకున్నా ఆ కంపెనీల అడ్వర్‌టైజ్‌మెంట్‌లు కలలలోకి వస్తాయన్న మాట! తరుచుగా వినిపించే, కనిపించే ఆడియో, వీడియో క్లిప్‌ల ద్వారా వినియోగదారుల సబ్‌కాన్షియస్‌లోకి వెళుతున్నాయి బడాకంపెనీల ప్రకటనలు. ఈ కాన్సెప్ట్‌ను 'డ్రీమ్ అడ్వర్‌టైజింగ్' అంటున్నారు. 'డ్రీమ్ అడ్వర్‌టైజ్‌మెంట్స్ రాబోయే కాలంలో పీడకలగా మారనున్నాయి' అని హెచ్చరిస్తున్నారు స్లీప్ ఎక్స్‌పర్ట్‌లు. అమెరికన్ యువతలో 48 శాతం మందికి ప్రసిద్ధ బ్రాండ్‌లకు సంబంధించిన అడ్వర్‌టైజింగ్ కలలు తరచుగా వస్తున్నట్లు ఒక నివేదిక తెలియజేసింది. కోకా--కోలా, యాపిల్, మెక్‌డోనాల్డ్‌లాంటి ప్రసిద్ధ బ్రాండ్‌లకు సంబంధించిన కలలు వస్తుంటాయట. యాదృచ్ఛికంగా ఈ బ్రాండ్‌లకు సంబంధించిన యాడ్స్ పదే పదే చూడాల్సి రావడం, మెమోరీ రీయాక్టివేషన్ వల్లే ఇలాంటి కలలు వస్తాయని చెబుతున్నారు నిపుణులు.

## కలలు వేలం వేస్తారు!

కలల వేలానికి సంబంధించి లొంగ్సు పార్క్ ఒక వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. తమకు వచ్చిన కలల గురించి ఈ వెబ్‌సైట్ ద్వారా ఇతరులతో పంచుకోవచ్చునని తెలియజేసింది. 'మేము కొనుగోలు చేసిన కల నిజమా కాదా అనేది ఎలా తెలుసుకోవాలి. దానికి ఆధారం ఏమిటి' ఈ ప్రశ్నను చాలామంది పార్క్‌ను అడుగుతుంటారు. 'ఆరోజు నుంచి ఈరోజు వరకు కలలను నిరూపించుకునే ఆధారలేవీ లేవు. అది అసాధ్యం కూడా. ఒకరిపై ఒకరికి విశ్వాసమే ప్రధానం. నిజాయితీ మాత్రమే ప్రధానం' అని చెబుతుంది పార్క్. వెబ్‌సైట్‌లో కొన్ని కీలక పదాలు నమోదు చేస్తారు. ఉదాహరణకు 'పాము' అనే కీవర్డ్ కనిపించింది అనుకుందాం. అది పాము కలకు సంబంధించిన వ్యక్తి గురించి సమాచారాన్ని అందిస్తుంది. పాములు కలలో కనిపిస్తే కొరియన్ సంప్రదాయం ప్రకారం జీవితంలో, కెరీర్‌లో విజయం సాధించబోతున్నారని అర్థం. మంటల్లో ఇల్లు ఉన్నట్లు కల వస్తే కష్టాలు కాలిపోతున్నాయని అర్థం. చెడు శకునాలకు సంబంధించిన కలలు కూడా ఉన్నాయి. పండ్లు ఊడిపోయినట్లు కల వస్తే సన్నిహిత వ్యక్తిని కోల్పోతున్నారని అర్థం.

## ఆ కలే… అవతార్!

'కలలదేముంది? ఇలా వస్తాయి… అలా పోతాయి' అని రాత్రి కలలను తేలికగా తీసుకోవడానికి లేదు. ఎన్నో కలలు ఎన్నో ఆవిష్కరణలకు కారణం అయ్యాయి. అద్భుతమైన ఆలోచనలు ఎన్నో తనకు కలల రూపంలోనే వచ్చాయని చె??పారు ప్రసిద్ధ శాస్త్రవేత్త నికోలా టెస్లా. తన ఆత్మకథ 'మై ఇన్వెన్షన్స్'లో కలల ప్రస్తావన ఉంటుంది. చరిత్రలో అత్యధిక వసూళ్లు సాధించిన 'అవతార్' గురించి పరిచయం అక్కర్లేదు. 'అవతార్' ఐడియా జేమ్స్ కామెరూన్‌కు ఎలా వచ్చింది అనేది ఆసక్తికర విషయం. కామెరూన్ యువకుడిగా ఉన్నప్పుడు రాత్రి ఒక కల వచ్చింది. ఆ కలలో అతడికి మరో లోకం కనిపించింది. బంగారంలా మెరుస్తున్న చెట్లు, అందమైన జీవులతో ఉన్న అద్భుత లోకం ఇది. ఆ కల కామెరూన్‌తో ఉండి చివరికి అవతార్‌లో పండోర ప్రపంచంగా రూపం దాల్చింది. 'పందొమ్మిది సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు నేను కన్న కల అది' అని 'అవతార్' గురించి చెబుతుంటారు కామెరూన్.

# ముంబై, బెంగళూరుల్లో ఓపెన్‌ఏఐ కార్యాలయాలు




ప్రముఖ జనరేటివ్ ఏఐ చాట్ జీపీటీ మాతృసంస్థ 'ఓపెన్‌ఏఐ' తన భారతీయ కార్యకలాపాలను విస్తరిస్తోంది. ఇప్పటికే న్యూఢిల్లీలో తన కార్యాలయం ప్రారంభించిన సంస్థ ఈ ఏడాది చివర్లో ముంబై, బెంగళూరుల్లో రెండు కొత్త కార్యాలయాలను ప్రారంభించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుతం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో పాల్గొనేందుకు భారత్ వచ్చిన ఓపెన్‌ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్ ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆల్ట్‌మన్ స్పందిస్తూ.. భారతదేశంలో ఏఐని వేగంగా స్వీకరిస్తుండడంపై సామ్ ఆల్ట్‌మన్ ప్రశంసలు కురిపించారు. 'భారతదేశం ఇప్పటికే ఏఐ వినియోగంలో ప్రపంచ దేశాల కంటే ముందు వరుసలో ఉంది. ఇక్కడి అద్భుతమైన సాంకేతిక ప్రతిభ, ఏఐ పట్ల ప్రజల్లో ఉన్న ఆశావాదం, ప్రభుత్వం నుంచి లభిస్తున్న మద్దతు ఆకట్టుకున్నాయి. ప్రజాస్వామ్యబద్ధంగా ఏఐని ఎలా అభివృద్ధి చేయవచ్చో భారత్ ప్రపంచానికి దిక్సూచిగా మారనుంది' అన్నారు. ముంబై, బెంగళూరు కార్యాలయాల ద్వారా స్థానిక మౌలిక సదుపాయాల కల్పన, నైపుణ్యాభివృద్ధి, భారతీయ సంస్థలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలను పెంచుకోవడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. 'భారతదేశం కోసం, భారతదేశంలో, భారత్‌తో కలిసి ఏఐని నిర్మించడమే మా సంకల్పం' అని ఆయన తెలిపారు.

## బాల్యమిత్రుడికి ప్రధాని మోదీ అభయం.. కదిలిన యంత్రాంగం



ఢిల్లీ : తన 37 ఏళ్ల క్రితం నాటి భూవివాదాన్ని పరిష్కరించాలని అస్గర్ అలీ వోహ్రా (81) తన బాల్య మిత్రుడు ప్రధాని మోదీని కోరారు. అందుకు ప్రధాని మోదీ అభయమిచ్చారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. గుజరాత్‌లోని వద్‌నగర్‌లో ప్రధాని మోదీతో కలిసి చదువుకున్న 81 ఏళ్ల అస్గర్ అలీ వోహ్రా తన భూ వివాదంపై జోక్యం చేసుకోవాలని ప్రధానిని అభ్యర్థించారు. మహారాష్ట్రలో దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ భూ వివాదంపై కేంద్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని ఆయన కోరారు. మహారాష్ట్రలోని మీరా రోడ్ ప్రాంతానికి చెందిన అస్గర్ అలీ వోహ్రా (81) ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని నేరుగా కలిశారు. 1989లో ముంబై భాయందర్ ఈస్ట్ పరిధిలోని నవ్‌ఘర్ ప్రాంతంలో సుమారు 2,810 చదరపు మీటర్ల భూమిని తాను రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ద్వారా కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. అయితే 2011లో 'స్వయం బిల్డర్స్', స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర మెహతాకు చెందిన 'సెవెన్ ఎలెవన్ కన్ స్ట్రక్షన్' సంస్థలు తన భూమిని కబ్జా చేశాయని వోహ్రా ఆరోపించారు. అసలు యజమానికి తెలియకుండా నకిలీ పత్రాలు సృష్టించి, ఆ భూమిని రెండు భాగాలుగా విభజించి ఆ రెండు సంస్థల పేరిట ఆక్రమించుకున్నారని ఆయన వాపోయారు. ఈ భూ వివాదానికి సంబంధించి 2015లోనే ఎఫ్ఐఆర్ నమోదైనప్పటికీ, కేసు కోర్టులో పెండింగ్‌లో ఉంది. దశాబ్దాలుగా రెవెన్యూ శాఖ, మున్సిపల్ అధికారులు, పోలీసులను ఆశ్రయించినా న్యాయం జరగకపోవడంతో చివరికి ఆయన ప్రధాని మోదీని ఆశ్రయించారు. తన గోడు వెళ్లబోసుకున్న వోహ్రాకు ప్రధాని సానుకూలంగా స్పందించి అభయమిచ్చారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలను రాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్నాయక్ విడుదల చేయగా, ప్రధాని తన బాల్య స్నేహితుడికి తగిన న్యాయం అందేలా చూస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధాని కార్యాలయ జోక్యంతో కదిలిన మున్సిపల్ యంత్రాంగం ఈ ఉదంతంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 16న ఈ కేసుకు సంబంధించి ప్రత్యేక విచారణకు మున్సిపల్ అధికారులు సిద్ధమయ్యారు. ఈ సమావేశానికి హాజరు కావాల్సిందిగా 'సెవెన్ ఎలెవన్ కన్ స్ట్రక్షన్', 'స్వయం బిల్డర్స్' ప్రతినిధులకు అధికారికంగా ఆదేశాలు జారీ చేశారు.

## ఢిల్లీలో అగ్ని ప్రమాదం.. ఇద్దరు దుర్మరణం




ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలోని స్వరూప్ నగర్ ప్రాంతంలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఢిల్లీలోని వాయువ్య ప్రాంతమైన స్వరూప్ నగర్‌లో ఆదివారం ఉదయం ఒక గోడౌన్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తెచ్చేందుకు దాదాపు 15 అగ్నిమాపక యంత్రాలను ఘటనా స్థలానికి రప్పించారు. ఈ ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో దట్టమైన పొగ అలుముకుంది. ప్రాథమిక నివేదికల ప్రకారం, భయాందోళనల మధ్య కొందరు స్థానికులు భవనాల పైనుంచి దూకడం వల్ల మరికొందరికి గాయాలైనట్లు సమాచారం. మంటలు చెలగడానికి అసలు కారణం ఏమిటి అనే కోణంలో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది విచారణ జరుపుతున్నారు.

## కొత్త కమిషనర్‌గా కేతరిన్ శరణ్య బాధ్యతలు



తమిళనాడు: వేలూరు కార్పొరేషన్‌ను హరిత నగరంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన కేతరిన్ శరణ్య అన్నారు. వేలూరు కమిషనర్‌గా పనిచేస్తున్న సుల్తానాను చెన్నైకి బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అదే స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా పనిచేస్తున్న కేతరిన్ శరణ్యను నియమించారు. దీంతో శనివారం ఉదయం ఆమె వేలూరులో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ వేలూరు కార్పొరేషన్‌లోని సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు అధిక ప్రాదాన్యత ఇస్తామన్నారు. అదే విధంగా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు. కాగా కమిషనర్ కేతరీన్ శరణ్య వేలూరు ఎస్పీ శివరామన్ సతీమణి కావడం గమనార్హం.

## రాహుల్, ప్రియాంకతో మలేసియా ప్రధాని భేటీ



న్యూఢిల్లీ: 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు కోసం భారత్‌కు వచ్చిన మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహిం ఆదివారం లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. దీనిలో రాహుల్ సోదరి, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా కూడా పాల్గొన్నారు. ముగ్గురూ కలిసి అల్పాహారం స్వీకరిస్తూ, పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశంలో పలువురు అధికారులు కూడా పాల్గొన్నారు. అన్వర్ ఇబ్రహిం రాహుల్ గాంధీని కలిసిన సమయంలో ఇరువురు పరస్పరం కరచాలనం చేసుకున్నారు. అనంతరం అల్పాహార టేబుల్ వద్దకు వెళ్లారు. అక్కడ ప్రియాంకా గాంధీ వాద్రా కూడా ఉండటంతో ముగ్గురూ కలిసి అల్పాహారం చేస్తూ మాట్లాడుకున్నారు. అయితే చర్చించిన అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడికాలేదు. బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో శనివారం ప్రధాని నరేంద్ర మోదీ, మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహిం న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. రక్షణ, వాణిజ్యం, డిజిటల్ సాంకేతికత, సెమీకండక్టర్లు తదితర రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై ఇరువురు చర్చించారు. ఫిబ్రవరి 2026లో మోదీ మలేసియా పర్యటన సందర్భంగా వచ్చిన ఫలితాలపైనా చర్చ జరిగినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ-భద్రత, సెమీకండక్టర్లు, మౌలిక వసతులు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, ఇంధనం, ఫిన్‌టెక్, విద్య, పర్యాటకం తదితర రంగాల్లో ద్వైపాక్షిక సహకార పురోగతిని నేతలు సమీక్షించారు.

# చైనా రూటే సెపరేటు

**జాబిల్లిపైకి చాంగీ--7 ప్రయోగం త్వరలో**

**నీటి రూపురేఖలు, వాడకాలపై పరిశోధనలు**

**రష్యాతో కలిసి రీసెర్చ్ సెంటర్ నిర్మాణానికి ప్రణాళికలు**



జాబిల్లి దక్షిణ ధ్రువం వద్ద నీళ్లున్నాయని తెలుసు. కానీ ఏ రూపంలో? ఎంత మోతాదులో? మనం వాడుకోగలమా? ఆసక్తికరమైన ఈ ప్రశ్నలన్నింటికీ త్వరలోనే సమాధానాలు తెలియనున్నాయి. అంతా చైనా ప్రయోగిస్తున్న ఛాంగీ--7 యాత్ర ఫలితం. ఒక పక్క నాసా తన ఆర్టిమిస్--3 ప్రోగ్రామ్ ద్వారా జాబిల్లిపై శాశ్వత మానవ కేంద్రం ఏర్పాటుకు ప్రయత్నిస్తూంటే.. ఇంకోవైపున చైనా వినూత్నమైన రీతిలో జాబిల్లిపై తన ముద్ర వేసేందుకు కృషి చేస్తూండటం విశేషం. జాబిల్లిపై నీరున్న విషయం తెలిసి ఇప్పటికి 20 ఏళ్లు అవుతోంది. తెలియనిదల్లా అది ఏ రూపంలో ఉంది? వంటి వివరాలు మాత్రమే. ఎందుకంటే కొన్ని వందల కోట్ల సంవత్సరాలుగా సూర్యరశ్మి సోకని అంటే వెలుగు అస్సలు లేని ప్రాంతంలో నీటి ఉనికిని శాస్త్రవేత్తలు గుర్తించారు. అక్కడి ఉష్ణోగ్రతలు --200 డిగ్రీ సెల్సియస్ వరకూ ఉంటాయని అంచనా. అంతటి శీతల పరిస్థితుల్లో నీరు ఏ రూపంలో ఉందో? మనం దాన్ని ఎలా వాడకానికి అనువుగా మార్చుకోవాలో ఇప్పటివరకూ తెలియదు. ఈ లోపాలన్నింటినీ సరిదిద్దేందుకు చైనా ప్రయత్నిస్తోంది. వచ్చే నెలలో జరిగే చాంగీ--7 ప్రయోగం ఈ దిశగా వేస్తున్న తొలి అడుగు. జాబిల్లిపైకి ఇటీవలే జరిగిన ఒక ప్రయోగం విఫలమైనప్పటికీ చైనా సరికొత్త ఇంజిన్‌తో తాజా ప్రయత్నం చేస్తోంది.

### చాంగీ--7 లక్ష్యాలేమిటి?

ఇప్పటివరకూ జాబిల్లి దక్షిణ ధ్రువం పైకి జరిగిన అంతరిక్ష ప్రయోగాల కంటే చాంగీ--7 భిన్నమైంది. ఎందుకంటే ఇందులో ఒక ఆర్బిటర్, ల్యాండర్, రోవర్‌తోపాటు ఒక హాపర్ కూడా ఉంటాయి. 2024 మార్చిలోనే ప్రయోగించి ప్రస్తుతం కక్ష్యలో ఉన్న క్యూకియా--2 రిలే శాటిలైట్ కూడా చాంగీ--7 ప్రయోగానికి ఎంతో ఉపయోగపడనుంది. చాంగీ--7 కచ్చితంగా ఎక్కడ ల్యాండ్ అవుతుందన్నది ఇప్పటికైతే తెలియదు కానీ.. ఆర్టిమిస్--3 ద్వారా నాసా ఏర్పాటు చేయాలని అనుకుంటున్న కేంద్రం కోసం ఎంపిక చేసిన షాకిల్‌టన్ క్రేటర్‌కు సమీపంలోనే సూర్యరశ్మి తాకే చోట ఉండవచ్చునని అంచనా. ఈ మొత్తం ప్రయోగంలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది 'హాపర్'గురించి. ఇది చక్రాలున్న రోవర్ లాంటిది కాదు. అక్కడి నేలలో గుంతల్లాంటివి కానీ, నెర్రెలు కానీ ఉంటే వాటిని దాటేందుకు ఎగరగల సామర్థ్యం ఉన్నది. సాధారణ వాహనాలు ప్రయాణించలేని లోతులకు కూడా ఇది వెళ్లగలదు. ఆర్టిమిస్--3 ద్వారా నాసా కూడా జాబిల్లిపైని నీటిని, వనరులను గుర్తించి వాడుకునేందుకు చైనా కంటే భిన్నమైన మార్గంలో ప్రయత్నిస్తోంది. చాంగీ--7 చైనా ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టు కాగా... నైసా వాణిజ్యస్థాయిలో ప్రైవేట్ సంస్థల ద్వారా లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నిస్తోంది. చాంగీ--7 జాబిల్లి దక్షిణ ధ్రువం వద్ద ఉపయోగించదగ్గ వనరులు ఏమేం ఉన్నాయి? అన్నదానిపై కూడా దృష్టి పెట్టనుంది. రెండేళ్ల తరువాత అంటే 2028లో జరిగే చాంగీ--8 ద్వారా ఈ వనరులను వాడుకోవడం ఎలా? అన్నదాన్ని పరిశీలించాలన్నది చైనా ఆలోచన. తరువాతి దశలో భాగంగా మానవ సిబ్బంది జాబిల్లిపైకి చేరతారు. చైనా నేషనల్ స్పేస్ అడ్మిని?రస్టేషన్, రష్యాకు చెందిన రస్‌కాస్మోస్ స్పేస్ ఏజెన్సీలు రెండు కలిసి "ఇంటర్నేషనల్ లూనార్ రీసెర్చ్ స్టేషన్"నిర్మాణం చేపడతాయి. ఏతావాతా... జాబిల్లిపైకి చేరడం ఎలా అన్నది 20వ శతాబ్ధపు అతిపెద్ద సాంకేతికపరమైన సవాలుగా నిలిస్తే... మనిషి అక్కడ ఎలా బతకాలన్నది ఈ శతాబ్ధపు ముఖ్యమైన ప్రశ్నగా అవతరిస్తోందన్నమాట!!!

# ఏనుగు చర్మం టైల్‌తో కూల్ కూల్ కూల్!



ఏసీల్లాంటివి లేకుండానే ఇల్లు చల్లగా ఉంటే భలే బాగుంటుంది కదా? కొంచెం ఖర్చు, శ్రమకోరిస్తే ఇందుకు ఎన్నో మార్గాలు న్నాయి కానీ... పెన్సిల్వేనియా యూనివర్సిటీ శాస్త్ర వేత్తలు తాజాగా ఇంకో సరికొత్త మార్గాన్ని ఆవిష్క రించారు. అడవి ఏనుగుల ను స్ఫూర్తిగా తీసుకుని వాటి చర్మాలను పోలిన సిమెంట్ టైల్స్ తయారు చేశారు వీరు. బయటి గోడలకు వీటిని వాడితే ఇంటిలోపల ఉష్ణోగ్రతలు 6 నుంచి 11 డిగ్రీల సెల్సియస్ వరకూ తగ్గుతాయని పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది కూడా. ఆసక్తికరమైన ఈ పరిశోధన వివరాలు... ఆఫ్రికాలోని ఏనుగులు మటమటలాడే ఎండల్లోనూ భేషుగ్గా బతికేయగలవు. ఏనుగు చర్మం మందంగా ఉండటం ఒక్కటే కారణం కాదు. చర్మం పైభాగంలో ఉండే పగుళ్లలో నీరు చేరిపోయి... నెమ్మదిగా ఆవిరవుతూ చల్లదనం అందిస్తుంది. ఇదే విషయాన్ని పెన్సిల్వేనియా వర్సిటీ శాస్త్రవేత్తలు భవన నిర్మాణ సామగిర తయారీకి వాడారు. సిమెంట్, డైఆటమేషియస్ మట్టి (కీటకనాశినులుగా చల్లే తెల్లటి పొడిలాంటి మట్టి) సాయంతో పలకల్లాంటివి తయారు చేశారు. వీటిలోనూ పగుళ్లు ఉంటాయి. కాకపోతే అవి ఎలా ఉండాలన్నది మనం నిర్ణయించవచ్చు. ఇలా చేయడం వల్ల వాటిల్లోకి నీరు చేరడమే కాకుండా... ఉపరితలం మొత్తమ్మీద నెమ్మదిగా వ్యాపిస్తుంది కూడా. ఎండ వేడికి ఈ నీరు నెమ్మదిగా ఆవిరవుతూ వేడిని విడుదల చేస్తుంది. తద్వారా లోపలి ప్రాంతం చల్లగా మారుతుంది. శాస్త్రవేత్తలు చేసిన ప్రయోగాల్లో ఈ టైల్స్ దిగువన ఉష్ణోగ్రతలు 32 డిగ్రీల సెల్సియస్ వరకూ ఉంటే, పగుళ్లు ఉన్న టైల్స్‌లో ఉష్ణోగ్రత 42 డిగ్రీలుగానూ, పగుళ్లు లేని టైల్స్ ఉపరితలంపై ఉష్ణోగ్రత 52 డిగ్రీల సెల్సియస్‌గానూ ఉన్నట్లు తెలిసింది. పగుళ్లు లేని టైల్స్‌లో ఉపరితల ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటే.. ఉన్నదాంట్లోని నీరు కారణంగా ఉష్ణోగ్రత పది డిగ్రీ సెల్సియస్ తక్కువగా ఉందన్నమాట. పైగా ఈ చల్లదనం దాదాపు 20 గంటలపాటు అలాగే ఉండటం విశేషం. ఈ రకమైన టైల్స్ వాడితే ఇంటి లోపలి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గి ఏసీ, కూలర్‌ల వంటివాటి వినియోగం గణనీయంగా తగ్గే అవకాశం ఏర్పడుతుంది. భవిష్యత్తులో ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడల్లా ఈ టైల్స్‌పైకి ఆటోమెటిక్‌గా నీరు చిమ్మేలా ప్రత్యేక వ్యవస్థను అభివృద్ధి చేసేందుకూ ప్రయత్నాలు జరుగుతున్నాయి.

### ప్రయోగం ప్రాముఖ్యత ఏమిటంటే...

భారతదేశంతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఎండాకాలం వేడి ఏటికేడు పెరిగిపోతున్న విషయం తెలిసిందే. దీంతోపాటే ఏసీల వాడకం.. ఫలితంగా విద్యుత్తు వినియోగం కూడా కొండెక్కుతోంది. ఈ ఏడాది మే నెల వరకూ భారత్‌లో సుమారు కోటీ యాభై లక్షల ఏసీలు అమ్ముడుపోయినట్లు సమాచారం. వడగాడ్పులు, రుతుపవనాల ఆలస్యం వంటి కారణాలతో ఏసీలు ఎక్కువగా వాడటం వల్ల మే నెలలోనే దేశ గరిష్ఠ విద్యుత్తు వినియోగం 22 గిగావాట్లకు చేరిందని గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో చౌక పద్ధతుల్లో ఇళ్లలో చల్లదనాన్ని అందించే ఏర్పాట్లు ఎంతైనా ఆహ్వానించదగ్గవి.

# ఎల్ నినో సెగ.. ప్రపంచ వాణిజ్య మార్గాలకు గండం?!

ప్రపంచాన్ని ఎల్ నినో రూపంలో మరో సంక్షోభం వెంటాడే సూచనలు కనిపిస్తున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న దీని ప్రభావం.. నవంబర్, డిసెంబర్ నుంచి మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్ సహా అనేక దేశాలు ఈ పరిణామాలను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ తరుణంలో.. ఎల్ నినో ప్రభావం ఇప్పుడు వాతావరణాన్ని దాటి ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన సముద్ర మార్గాలపైనా కనిపిస్తోంది. ఎల్ నినో అంటే కేవలం వర్షాలు, ఉష్ణోగ్రతలకు సంబంధించిన మార్పు మాత్రమే కాదు. సముద్ర ఉష్ణోగ్రతలు, వాతావరణ నమూనాల్లో వచ్చే మార్పులు.. నీటి లభ్యత నుంచి రవాణా వ్యవస్థల వరకు ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ప్రపంచ వాణిజ్యంలో కీలక పాత్ర పోషించే నౌకాయాన మార్గాలు కూడా ఈ పరిణామాల నుంచి తప్పించుకోలేకపోతున్నాయి. నీటి మట్టాలు తగ్గడం, కరవు పరిస్థితులు పెరగడం వంటి పరిణామాలు అంతర్జాతీయ షిప్పింగ్‌కు సవాల్‌గా మారుతున్నాయి. దీనికి తాజా ఉదాహరణగా అట్లాంటిక్, పసిఫిక్ మహాసముద్రాలను కలిపే పనామా కాలువ నిలుస్తోంది. ప్రపంచ వాణిజ్యంలో కీలకమైన ఈ జలమార్గం ద్వారా ప్రతి ఏడాది




వేలాది నౌకలు ప్రయాణిస్తాయి. అయితే పొడి వాతావరణ పరిస్థితుల కారణంగా కాలువలో నీటి నిల్వలు తగ్గడంతో.. నౌకల రాకపోకలపై పరిమితులు విధించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాధారణ పరిస్థితుల్లో రోజుకు దాదాపు 40 నౌకలు ప్రయాణించే పనామా కాలువలో.. నీటి కొరత కారణంగా ఈ సంఖ్యను తగ్గిస్తున్నారు. దీనివల్ల సరకు రవాణా ఆలస్యం కావడం, నౌకల నిర్వహణ ఖర్చులు పెరగడం, చివరకు వినియోగదారులపై ధరల భారం పడే అవకాశం ఉంది. సెప్టెంబర్ నుంచి పరిమితులు మరింత కఠినం కావొచ్చని అంచనా వేస్తున్నారు.

### మరి హార్ముజ్‌పై ప్రభావం ఉంటుందా?

ప్రపంచ చమురు సరఫరాలో అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిపై ఎల్ నినో ప్రత్యక్ష ప్రభావం చూపకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అక్కడి పరిణామాలు ప్రధానంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, భద్రతా పరిస్థితులు, దేశాల మధ్య సంబంధాలపైనే ఆధారపడి ఉంటాయి. అయితే ఎల్ నినో కారణంగా ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయం, ఇంధన వినియోగం, సరఫరా వ్యవస్థల్లో మార్పులు చోటుచేసుకుంటే.. పరోక్షంగా హార్ముజ్ ద్వారా జరిగే చమురు రవాణాపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. కరవు, పంటల నష్టం, రవాణా అంతరాయాలు పెరిగితే.. అంతర్జాతీయ



మార్కెట్లలో చమురు, ఆహార ధరలపై ఒత్తిడి పెరగొచ్చు. ప్రపంచ ఇంధన సరఫరాలో హార్ముజ్ జలసంధి కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో.. అక్కడ ఏ చిన్న అంతరాయం ఏర్పడినా దాని ప్రభావం ప్రపంచ మార్కెట్లపై కనిపించే అవకాశం ఉంది. ఎల్ నినో ప్రత్యక్ష కారణం కాకపోయినా.. వాతావరణ మార్పులతో పెరిగే ఆర్థిక ఒత్తిళు ,, సరఫరా వ్యవస్థల్లో అస్థిరతలు ఇంధన రంగానికి కొత్త సవాళ్లుగా మారవచ్చు.

### ఇతర జలమార్గాలకూ ముప్పు

ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే పొడి వాతావరణ పరిస్థితులు ప్రపంచంలోని మరికొన్ని కీలక జలమార్గాలపైనా ఒత్తిడి పెంచుతున్నాయి. అయితే ప్రతి ప్రాంతంలో దీనికి కారణాలు వేర్వేరుగా ఉంటాయి. తీవ్రమైన వేడి, తక్కువ వర్షపాతం, కరవు పరిస్థితులు కొనసాగితే నదులు, కాలువల్లో నీటి మట్టాలు తగ్గి.. నౌకా రవాణాకు సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. యూరప్‌లోని రైన్ నది వంటి ప్రధాన నదీ మార్గాలు పరిశ్రమలు, సరకు రవాణాకు ఎంతో కీలకం. నీటి మట్టాలు తగ్గినప్పుడు పెద్ద నౌకలు పూర్తిస్థాయిలో



సరకు మోసుకెళ్లలేవు. దీంతో రవాణా సామర్థ్యం తగ్గడం, ఖర్చులు పెరగడం వంటి సమస్యలు తలెత్తుతాయి. డాన్యూబ్ వంటి ఇతర కీలక నదీ మార్గాల్లోనూ ఇలాంటి పరిస్థితులు ఏర్పడితే.. ఇంధనం, ముడి సరుకులు, పారిశ్రామిక ఉత్పత్తుల సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉంది. అంటే.. ఎల్ నినో ప్రభావం కేవలం సముద్రాల్లోనే కాదు.. నదులు, కాలువల ద్వారా జరిగే ప్రపంచ వాణిజ్యంపైనా ప్రభావం చూపే అవకాశం ఉంది. వాతావరణ మార్పులతో పెరుగుతున్న తీవ్ర పరిస్థితులు భవిష్యత్తులో రవాణా వ్యవస్థలకు కొత్త సవాళ్లుగా మారనున్నాయి.

### ప్రపంచ వాణిజ్యానికి మరో సవాల్

కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచ సరఫరా వ్యవస్థలు ఇప్పటికే అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. రష్యా--ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు, వాణిజ్య వివాదాలు సరఫరా గొలుసులను ప్రభావితం చేశాయి. ఇప్పుడు ఎల్ నినో కూడా మరో సవాల్‌గా మారుతోంది. ఒక ప్రాంతంలో కరవు కారణంగా వ్యవసాయ ఉత్పత్తులు తగ్గడం.. మరో ప్రాంతంలో ప్రకృతి వైపరీత్యాల కారణంగా రవాణా వ్యవస్థ దెబ్బతినడం.. ఇవన్నీ కలిపి ప్రపంచ మార్కెట్లపై ప్రభావం చూపవచ్చు. ముఖ్యంగా ఆహార పదార్థాలు, ముడి సరుకులు, ఇంధన సరఫరాలో మార్పులు వస్తే.. ద్రవ్యోల్బణం పెరిగే అవకాశాలు ఉన్నాయి.

### భారత్‌కు ముప్పు ఎంత?

ఎల్ నినో ప్రభావం భారత్‌కు అత్యంత కీలకమైన అంశం. దేశ వ్యవసాయం ఎక్కువగా రుతుపవనాలపై ఆధారపడటం వల్ల వర్షపాతం మార్పులు నేరుగా ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే పంటల దిగుబడి తగ్గడం, నీటి వనరులపై ఒత్తిడి పెరగడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉంది. అదే సమయంలో ప్రపంచ సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు ఏర్పడితే.. చమురు, ఎరువులు, ఆహార దిగుమతుల ధరలు పెరిగే అవకాశం ఉంటుంది.

### వాతావరణం నుంచి ఆర్థిక వ్యవస్థ వరకు..

ఒకప్పుడు ఎల్ నినోను కేవలం వాతావరణ పరిణామంగా మాత్రమే చూశారు. కానీ ఇప్పుడు ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే శక్తిగా మారింది. సముద్ర మార్గాల నుంచి వ్యవసాయ క్షేత్రాల వరకు.. ఇంధన మార్కెట్ల నుంచి ఆహార సరఫరా వరకు.. ఎల్ నినో ప్రభావాలు అనేక రంగాలపై పడే అవకాశం ఉంది. పసిఫిక్ మహాసముద్రంలో మొదలైన ఈ పరిణామం.. ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి ప్రభావాలు చూపుతుందో రాబోయే నెలలు కీలకంగా మారనున్నాయి. అందుకే దేశాలు ముందుగానే అప్రమత్తమై.. సరఫరా వ్యవస్థలు, వ్యవసాయ ప్రణాళికలు, విపత్తు నిర్వహణ చర్యలను సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.



## మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని హఠాన్మరణం



ఏలూరు శ్రీ వార్త న్యూస్ ఏపీ మాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ అలియాస్ ఆళ్ల నాని (56) గుండెపోటుతో కన్నుమూశారు.మంగళవారం విశాఖలోని తన నివాసంలో వాకింగ్ ముగించుకుని వచ్చిన తర్వాత గుండెపోటుకు గురవడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా అప్పటికే తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు ధృవీకరించారు.ఏలూరు నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆళ్ల నాని 2004లో తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు. కాంగ్రెస్ తో రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి, 2013లో వైఎస్సార్ సీపీలో చేరి, 2017లో ఎమ్మెల్సీగా, 2019లో జగన్ కేబినెట్ లో డిప్యూటీ సీఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. కరోనా సమయంలో కీలక పాత్ర పోషించారు.2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆగస్టులో వైసీపీకి రాజీనామా చేసి 2025 ఫిబ్రవరిలో టీడీపీలో చేరారు.సౌమ్యుడిగా పేరున్న ఆళ్ల నాని మృతితో ఏలూరులో విషాదఛాయలు అలుముకున్నాయి. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు.

## 17న పెడనలో నారా లోకేష్ కేడర్ సమావేశం

**ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ**



పెడన శ్రీ వార్త న్యూస్ ఈ నెల 17న పెడనలో జరగనున్న మంత్రి నారా లోకేష్ కేడర్ సమావేశానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.సమావేశం నిర్వహించనున్న ప్రాంగణాన్ని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పరిశీలించారు. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకానున్న నేపథ్యంలో వేదిక, సీటింగ్, పార్కింగ్, రాకపోకలు, భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ



సందర్భంగా పెడన ఎంఆర్ఓ వహీదాతో సమావేశ ప్రాంగణానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు, అనుమతులు, మౌలిక వసతులపై చర్చించారు.17న జరగనున్న నారా లోకేష్ కేడర్ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తున్నాయని, గోపు సత్యనారాయణ తెలిపారు. సమావేశానికి పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా రైతు సోషల్ మీడియా కోఆర్డినేటర్ పామర్తి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులకు అపర కర్మల భవనాల కోసం స్థలాలు కేటాయించాలని కలెక్టర్ డీ కే బాలాజీకి వినతి



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ బ్రాహ్మణులకు అపర కర్మల భవనాలు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాల కోసం స్థలాలు కేటాయించాలని కోరుతూ కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి బ్రాహ్మణ సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు.ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో బ్రాహ్మణులకు అపర కర్మల భవనం, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసుకునేందుకు స్థలం కేటాయించాలని కోరుతూ మంగళవారం కలెక్టరేట్ లో కలెక్టర్ ను కలిశారు.బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి.వి.ఫణికుమార్, గన్నవరం బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడు కె.వి.ఆర్.కిషోర్, నాయకులు ఎన్.మోహన్, ఎస్.రవికుమార్, వి.వి.కృష్ణమోహన్, మచిలీపట్నం బ్రాహ్మణ సేవా సంఘం నాయకుడు మోపర్తి సుబ్రమణ్యం, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ విజయవాడ బ్రాంచి మేనేజర్ గొర్తి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ కె.బుచ్చి రాంప్రసాద్ గన్నవరంలో స్థలం



కేటాయించాలని రికమెండ్ చేస్తూ ఇచ్చిన లెటర్ ను కలెక్టర్ కు అందజేశారు.ఈ సందర్భంగా పి.వి.ఫణికుమార్ మాట్లాడుతూ, ప్రతి నియోజకవర్గంలో అపరకర్మల భవనం నిర్మిస్తామని కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసిందని, చైర్మన్ సూచన మేరకు కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కూడా స్థలం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారని చెప్పారు.బ్రాహ్మణులు అపరకర్మలు చేసుకునేందుకు పడుతున్న ఇబ్బందులను దృష్టికి తీసుకువెళ్లగా,గన్నవరం నియోజకవర్గంలో త్వరలో స్థలం పరిశీలిస్తామని కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారన్నారు.మచిలీపట్నంలో భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం పనుల గురించి అడగగా బ్యాంకు అధికారులతో చర్చలు జరుపుతున్నామని, త్వరలో రూపకల్పన జరుగుతుందని కలెక్టర్ తెలిపారన్నారు. అలాగే బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా నిరుపేద బ్రాహ్మణులకు పథకాలు సక్రమంగా అందేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారని తెలిపారు.

## 63 అడుగుల మట్టి విజయగణపతికి విశేష పూజలు

**విజయగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

**వేలాదిగా తరలివచ్చి దర్శనం చేసుకున్న భక్తులు**



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్ సాగర తీరంలో మహాగణపతి ఉత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా 63 అడుగుల మట్టి గణపతిని విజయగణపతిగా రూపుదిద్దిన విగ్రహానికి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, నీలిమ దంపతులు గణపతి పూజలో పాల్గొని విజయగణపతి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ నిర్వహించారు. అనంతరం మహాగణపతికి ప్రత్యేక పూజలు చేశారు.మంత్రి కొల్లు రవీంద్ర--నీలిమ దంపతులతో పాటు పలువురు దంపతులు శ్రీ లక్ష్మీ గణపతి హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ తదితర ప్రముఖులు మంగినపూడి సాగర తీరానికి విచ్చేసి మహాగణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాగణపతిని దర్శించుకునేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల





నుంచి వేలాది మంది భక్తులు మంగినపూడి సాగర తీరానికి తరలివచ్చారు. భక్తులు గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఉత్సవాల్లో భాగంగా సాగర తీర మహాగణపతి ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళా వేదికపై సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా మంగినపూడి సాగర తీరం భక్తజన సందోహంతో కళకళలాడింది. భక్తి, ఆధ్యాత్మికత, సాంస్కృతిక కార్యక్రమాల సమ్మేళనంగా సాగర తీర మహాగణపతి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. 11 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో భక్తులకు తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణ, భద్రత, జన సమూహ నియంత్రణ, వైద్య శిబిరాల ఏర్పాటు తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు చలమలశెట్టి నరసింహారావు దంపతులు మరియు కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంజనీర్లు వినూత్న ఆలోచనలతో మెరుగైన ఫలితాలు సాధించాలి

**స్థానిక పరిష్కారాలతో అభివృద్ధికి కొత్త మార్గాలు అన్వేషించాలి.**

**ఇంజనీర్స్ డే సందర్భంగా భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజి ఘన నివాళులు**



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ పరిమిత వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ స్థానిక సమస్యలకు తక్కువ ఖర్చుతో, వేగంగా, సమర్థవంతమైన పరిష్కారాలను అన్వేషించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి ఇంజనీర్లకు సూచించారు.ఇంజనీర్స్ డే సందర్భంగా మంగళవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక భారతదేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమన్నారు. దేశం ఆర్థికంగా అభివృద్ధి






చెందాలన్నా, మౌలిక వసతులు మెరుగుపడాలన్నా ఇంజనీర్ల సేవలు ఎంతో అవసరమన్నారు. అందువల్ల ప్రతి ఏడాది జిల్లాలో ఇంజనీర్స్ డేను ఒక సంప్రదాయంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితం ప్రతి ఇంజనీర్‌కు స్ఫూర్తిదాయకమన్నారు. అసిస్టెంట్ ఇంజనీర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన వినూత్న ఆలోచనలు, క్రమశిక్షణ, సమయపాలన, అంకితభావంతో భారతరత్న స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. పరిమిత వనరులతోనే అద్భుతమైన పరిష్కారాలను కనుగొనడమే ఇంజనీరింగ్ నైపుణ్యానికి అసలైన నిదర్శనమన్నారు.ప్రభుత్వ పనుల్లో సాధారణ విధానాలను మాత్రమే అనుసరించకుండా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వినూత్న పరిష్కారాలను రూపొందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రహదారులు, తాగునీటి పథకాలు, డ్రైనేజీ, ఇతర మౌలిక వసతుల పనుల్లో తక్కువ వ్యయంతో మెరుగైన ఫలితాలు సాధించే విధానాలపై ప్రయోగాలు చేయాలని సూచించారు. నిబంధనల్లోని షెడ్యూల్ ఆఫ్ రేట్స్‌కు సరిపోకపోయినా, ప్రజలకు మెరుగైన సేవలు అందించే పరిష్కారాలను పరిశీలించాలని అన్నారు.మనకు అపరిమిత వనరులు, అపరిమిత సమయం ఉంటే ఇంజనీర్ అవసరం ఉండకపోవచ్చు. పరిమిత వనరులతో అసాధారణ పరిష్కారాలను కనుగొనడమే ఇంజనీర్ అసలైన బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి పనిని ఇంకా సమర్థవంతంగా, ఇంకా త్వరగా, ఇంకా తక్కువ ఖర్చుతో ఎలా చేయగలం? అనే ఆలోచనతో చేపట్టాలని ఇంజనీర్లకు కలెక్టర్ సూచించారు. ఇలాంటి ఆలోచనా విధానంతో పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు.ఈ సందర్భంగా ఇంజనీర్లు, ఇంజనీరింగ్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ రమణరావు, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరావు, ఏపీ సీపీడీసీఎల్ ఎస్ఈ హరిబాబు, హౌసింగ్ పీడీ వెంకట్రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, డ్వామా పీడీ ఎన్ శివప్రసాద్ యాదవ్, డిఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా యూనివర్సిటీలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ ప్రఖ్యాత భారతీయ ఇంజనీరు,భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి నీ కృష్ణా విశ్వవిద్యాలయం లో ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 15ని దేశవ్యాప్తంగా ఇంజనీర్స్ డే గా జరుపుకోవడం ఆనవాయితీ గా వస్తున్న క్రమంలో మంగళవారం నాడు కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ ఆచార్య వై కె సుందర కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె రాంజీ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ విశ్వేశ్వరయ్యకు అనేక రంగాలలో విశేషమైన గుర్తింపు లభించిందనీ అందులో ప్రధానంగా విద్యారంగం, ఇంజనీరింగ్ అనీ,కర్ణాటకలోని అత్యధిక ఇంజనీరింగ్ కళాశాలలు అనుబంధమై ఉన్న బెల్గాంలోని విశ్వేశ్వరయ్య టెక్నలాజికల్ యూనివర్శిటీ అతను పేరు మీద నెలకొల్పబడిందన్నారు... తదుపరి వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష మాట్లాడుతూ దేశానికే తలమానికమైన వ్యవసాయ, సాగునీటి రంగానికి ఆయన చేసిన విశిష్ట సేవలను కొనియాడారు... ఇంకా ఈ కార్యక్రమంలో సిడిసి డీన్ ఆచార్య ఆర్ కిరణ్ కుమార్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. ఎం బాబు రెడ్డి, డా. ఆర్ విజయకుమారి,ఇంజనీరింగ్ కళాశాల బోధనాసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ దంపతులు



కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్ వినాయక చవితి సందర్భంగా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, దంపతులతో కలిసి వినాయకుని భక్తిశ్రద్ధలతో పూజించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పుష్పాలు, పండ్లు సమర్పించి, వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఎస్పీ వీ విద్యాసాగర్ నాయుడు



మాట్లాడుతూ.వినాయక చవితి పర్వదినం ప్రజలందరికీ అత్యంత పవిత్రమైనదని, విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ వినాయక విగ్రహాల నిమజ్జనం వంటి కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.జిల్లాలో వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జరిగేలా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరిస్తూ, పండుగను ఆనందోత్సాహాలతో, సామరస్యపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దంపతులు జిల్లా ప్రజలకు వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు వారి కుటుంబ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు

Pulisher,Owner and Editor kureti satish, printed by Teja cards and stationery ground floor 26-25-2durgi vari veedhi,opp Inox theater Gandhi nagar Vijayawada ,Andra Pradesh 520003.PRGS Nembar: APTEL/26/A4813, Editor: kureti satish,cell number:9866640784,H. No:21-651a,near Suvarna Kalyana mandapam,parasupeta machilipatnam Krishna Distric, Andra Pradesh.521001